TGTEL/25/A3750

# నిజాయితి

... నిజమే ...

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

"నిజాయితి" ఒక ముఖ్యమైన నైతిక లక్షణం ఇది విశ్వసనీయత, విధేయత మరియు సమగ్రతను పెంచుతుంది.



ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య సంపుటి 1 సంచిక 64 నెట్‌వర్క్ ఇంచార్జ్ & మెయింటెనెన్స్ : గుండూర్ శ్యామ్ . గురువారం 22 జనవరి 2026 వెల 4:00

## సీఎం రేవంత్ రెడ్డితో టాటా గ్రూప్ చైర్మన్ భేటీ

**హైదరాబాద్, జనవరి 21 (నిజాంయితి) :** దావోస్ లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో టాటా గ్రూప్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రైజింగ్ విజన్- 2047, ప్రభుత్వ విధానాలు, రాష్ట్రంలో ఉన్న పారిశ్రామిక అనుకూల వాతావరణాన్ని టాటా చైర్మన్ కు వివరించారు.

తెలంగాణ రాష్ట్రం రూపొందించిన దీర్ఘకాలిక అభివృద్ధి ప్రణాళికలను వివరించారు. భవిష్యత్ అవసరాలకు ప్రణాళికాబద్ధమైన ఆలోచన విధానంపై టాటా చైర్మన్ చంద్రశేఖరన్ ప్రశంసించారు. పెట్టుబడుల కోసం కాకుండా, విధానాలు, ఫ్యూచర్ విజన్ ను ప్రపంచానికి పరిచయం చేయడమే లక్ష్యంగా తెలంగాణ ముందుకెళ్తోందని ఆయన అభినందించారు. హైదరాబాద్ లోని ప్రధాన క్రీడా మైదానాలను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దే ఆలోచనలను ముఖ్యమంత్రి టాటా గ్రూప్ చైర్మన్ తో పంచుకున్నారు.

స్పోర్ట్స్ స్టేడియం అభివృద్ధి లో భాగస్వామ్యం పంచుకునేందుకు, ప్రభుత్వం తో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చంద్రశేఖరన్ తెలిపారు. దేశంలో ప్రతిభ ఉన్నా.. దానికి తగిన మౌలిక సదుపాయాలు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. యువత నైపుణ్యాల అభివృద్ధిపై కూడా చర్చించారు. 65 ప్రభుత్వ ఐటీఐలను ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా మార్చడంలో




టాటా టెక్నాలజీస్ తో కలిసి పనిచేస్తున్నామని సీఎం తెలిపారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలను స్కిల్ సెంటర్లుగా అభివృద్ధి చేసే ప్రణాళికలను వివరించారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఆనంద్ మహీంద్రా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

2036 ఒలింపిక్స్ లో భారత్ పతకాలు సాధించేలా క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధి లక్ష్యాలను వివరించారు. హైదరాబాద్ లో చేపడుతున్న మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టుపై టాటా చైర్మన్ ఆసక్తి చూపారు. రాజస్థాన్, మహారాష్ట్రలో నీటి వనరుల పునరుద్ధరణలో టాటా గ్రూప్ అనుభవాన్ని గుర్తుచేస్తూ, మూసీ అభివృద్ధిలో భాగస్వామిగా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. మూసీ నది చుట్టూ ఆర్థిక కార్యకలాపాలు పెరిగేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు.

మరోవైపు రాష్ట్రంలో హోటళ్లు, రిసార్టులు ఏర్పాటు చేసే అంశంపై ఈ సమావేశం లో చర్చలు జరిగాయి. మేడారం, వేములవాడ, భద్రాచలం వంటి ఆలయ ప్రాంతాల్లో హోటళ్ల ఏర్పాటుకు టాటా గ్రూప్ ఆసక్తి చూపింది. శ్రీశైలం రహదారి వెంబడి అంతర్జాతీయ స్థాయి రిసార్ట్ ఏర్పాటుపై సానుకూలంగా స్పందించింది. ఏఐ డేటా సెంటర్లు, సెమీ కండక్టర్, ఈవీ తయారీ రంగాల్లో తెలంగాణలో కొత్త పరిశ్రమలు నెలకొల్పే అవకాశాలపై టాటా చైర్మన్ ఆసక్తి ప్రదర్శించారు. ఇక ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితోపాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మేడారంలో ఈసారి కొత్త ప్రసాదం పంపిణి.. ఇది తింటే పుణ్యంతో పాటు ఆరోగ్యం



**మేడారం, జనవరి 21 (నిజాయితి) :** మేడారంలో ఈసారి కొత్త ప్రసాదం పంపిణి.. ఇది తింటే పుణ్యంతో పాటు ఆరోగ్యంమేడారం జాతరలో ప్రసాదంగా భక్తులంతా బెల్లాన్ని స్వీకరిస్తారు. కాని ఈసారి నుండి భక్తులకు ప్రసాదంగా ప్రభుత్వం ఇప్పపువ్వు లడ్డూలను అందించనుంది.ఇప్పపువ్వు ఇది ఆదివాసి సాంస్కృతిలో భాగం.ఇప్పపువ్వు లడ్డు వారి సాంప్రదాయక వంటకం. అడవుల్లో సహజ సిద్ధంగా దొరికే ఇప్పపువ్వుతో కొంతమంది ఆదివాసి గిరిజనులు లడ్డూలు తయారు చేస్తున్నారు.అందులో బెల్లం, పల్లీలు, నువ్వులు,యాలకుల పొడి కలిపి లడ్డూలుగా తయారు చేసి విక్రయిస్తున్నారు.

సమ్మక్క కొత్త ప్రసాదం..

ఈ ఇప్ప పువ్వులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండడం ద్వారా కీళ్ల నొప్పులను తగ్గిస్తాయి.వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు,ఫైబర్ ఎక్కువగా ఉండడం ద్వారా జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది.ఈ లడ్డులను తీసుకోవడం ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. రక్తహీనత నివారణకు ఇది ఎంతో దోహదపడుతోంది. కాల్షియం, ఐరన్, ఫాస్పరస్,ప్రోటీన్లు,ఫైబర్లు సమృద్ధిగా ఉంటాయి.ఇలా ఈ ఇప్పపువ్వు లడ్డూలు తీసుకోవడం ద్వారా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.

## అడిషనల్ కలెక్టర్ వెంకటరెడ్డి ఇంట్లో

## ఏసీబీ రైడ్స్ దొరికిన డబ్బు





**వరంగల్, జనవరి 20 (నిజాయితి) :** దొరికిన డబ్బు...సస్పెండ్ అయిన అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అగ్రామడ వెంకట్ రెడ్డి పై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అక్రమ ఆస్తుల కేసు నమోదు చేసింది. అక్రమంగా సంపాదించిన ఆస్తులపై నిర్వహించిన సోదాల్లో భారీ మొత్తంలో ఆస్తులు బయటపడ్డాయి.

ఏసీబీ అధికారులు ఇప్పటివరకు గుర్తించిన ఆస్తుల వివరాలు ఇలా ఉన్నాయి. రెండు నివాస గృహాలు (ఒక విల్లా, ఒక ఫ్లాట్) రూ. 4.65 కోట్ల విలువగా అంచనా వేశారు. అలాగే ఒక వాణిజ్య వివరాలు 3లో

## కుప్పకూలిన ఎయిర్‌క్రాఫ్ట్..

### ఇద్దరు పైలట్లు సేఫ్, రెండు వారాల్లో రెండో ఘటన

**ప్రయాగ్‌రాజ్, జనవరి 21 (నిజాంయితి) :** కుప్పకూలిన ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ఎయిర్‌క్రాఫ్ట్.. ఇద్దరు పైలట్లు సేఫ్, రెండు వారాల్లో రెండో ఘటన యూపీలో ఐఏఎఫ్ ఎయిర్‌క్రాఫ్ట్ కుప్పకూలింది. ఈ ఘటనలో ఇద్దరు పైలట్లు.. సేఫ్‌గా బయటికి రావడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ట్రైనింగ్ సమయంలో ఇంజిన్ ఫెయిల్యూర్ కారణంగా కూలిపోయింది. ఎమర్జెన్సీ ప్యారాచూట్ ఓపెన్ కావడంతో భారీ ప్రమాదం నుంచి ఇద్దరు పైలట్లు సురక్షితంగా ప్రాణాలతో బయటపడ్డారు. అయితే గత 2 వారాల్లోనే రెండో ఘటన చోటు చేసుకోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనపై ఐఏఎఫ్ విచారణకు ఆదేశించింది.ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ సమీపంలో బుధవారం మధ్యాహ్నం సుమారు 12:30 గంటలకు భారత వైమానిక దళానికి (ఐఏఎఫ్) చెందిన ఒక మైక్రోలైట్ శిక్షణ విమానం ప్రమాదానికి గురైంది. సాధారణ ట్రైనింగ్‌లో భాగంగా బామ్రౌలీ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ నుంచి బయలుదేరిన ఈ ఎయిర్‌క్రాఫ్ట్.. ఇంజిన్ వైఫల్యం కారణంగా రాంబాగ్ ప్రాంతంలోని ఒక చెరువులో కుప్పకూలింది.ప్రమాద సమయంలో విమానంలో గ్రూప్ కెప్టెన్ ప్రవీణ్ అగర్వాల్ (బామ్రౌలీ స్టేషన్ సీఓఓ), గ్రూప్ కెప్టెన్ సునీల్ కుమార్ పాండే (బామ్రౌలీ స్టేషన్ సీఏఓ) ఉన్నారు. విమానం కంట్రోల్ తప్పడంతో.. ఆ ఇద్దరు గ్రూప్ కెప్టెన్లు.. ఎమర్జెన్సీ పారాచూట్లను ఉపయోగించి కిందికి దూకేశారు. విమానం కూలిపోయినట్లు గుర్తించిన స్థానికులు.. ఆ ఇద్దరు పైలట్లను సురక్షితంగా రక్షించి బయటికి తీసుకువచ్చారు. ప్రస్తుతం వారిద్దరి ఆరోగ్యం నిలకడగా ఉందని రక్షణ శాఖ ప్రతినిధి వింగ్ కమాండర్ దేబార్తో ధర్ వెల్లడించారు.ఈ నెలలోనే రెండో ప్రమాదం అయితే ఈ జనవరి నెలలో ఐఏఎఫ్ విమానం ప్రమాదానికి గురి కావడం రెండోసారి కావడం గమనార్హం. ఈనెల 10



వ తేదీన భువనేశ్వర్ నుంచి రూర్కెలా వెళు_న్న ఇండియా వన్ ఎయిర్‌కు చెందిన సెస్నా విమానం సాంకేతిక లోపంతో రూర్కెలా సమీపంలోని పొలాల్లో అత్యవసరంగా ల్యాండ్ అయింది. అందులో ఉన్న ఆరుగురు సురక్షితంగా బయటపడ్డారు. తాజాగా ప్రయాగ్‌రాజ్‌లో ఐఏఎఫ్ విమానం కుప్పకూలింది.విచారణకు ఆదేశించిన ఐఏఎఫ్ విమాన ప్రమాదం జరిగిన వెంటనే ఎన్డీఆర్ఎఫ్, భారత వైమానిక దళ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. విమానం నీటిలో సగం మునిగిపోయింది. ఈ ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలను తెలుసుకోవడానికి ఐఏఎఫ్ ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించింది.

## రోగుల సౌకర్యానికై 18 వీల్ చైర్స్

## అందజేసిన దాతలు

**తాడూరు, జనవరి 20 (నిజాయితి) :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రికి వచ్చే రోగుల వినియోగార్థం 18 అధునాతన వీల్ చైర్లు దాతల సహకారంతో బుధవారంనాడు ఆసుపత్రికి అందజేసినట్లు మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ టి.ఉషారాణి తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పెరుగుతున్న రోగులు ఆసుపత్రిలో వారి అవసరాల రవాణాకు వినియోగించుటకు వీల్ చైర్స్ ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. హైదరాబాద్‌కు చెందిన టైటాన్స్ రౌండ్ టేబుల్ క్లబ్ వారు 9, ఆర్థోపెడిక్ విభాగాధిపతి డాక్టర్ వి. శేఖర్ 5, ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ వెంకటరెడ్డి, డాక్టర్ ఏ. మహేష్, డాక్టర్ రాజు ఇతరులు 4 మొత్తం 18 అధునాతన వీల్ చైర్స్ అందజేశారని ఆసుపత్రి మెడికల్ సూపరింటిండెంట్ డాక్టర్ టి.ఉషారాణి తెలిపారు.




దాతల, వైద్యుల దాతృత్వాన్ని పలువురు ప్రశంసించారు. ఈ వీల్‌చైర్స్ ముఖ్యంగా అత్యవసర, క్యాజువాలిటీ, ఐసీయూ, ఆర్థోపెడిక్, సర్జరీ, గైనకాలజీ విభాగాలకు అధిక మొత్తంలో ఉపయోగ పడతాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ వి.శేఖర్, సివిల్ సర్జన్ ఆర్ఎంఓ డాక్టర్ రవిశంకర్, ఆర్ఎంఓ డాక్టర్ ఏ.రోహిత్, పీడియాట్రిక్ విభాగాధిపతి డాక్టర్ నరహరి, డాక్టర్ శ్రీకాంత్, హెల్ప్ డెస్క్ ఇంచార్జ్ టి.యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ వాసులకు శుభవార్త..

### ఇక 24/7 తాగు నీటి సరఫరా.. రూ.2 వేల కోట్లతో

**హైదరాబాద్ వాసులకు శుభవార్త**
**24/7 నీటి సరఫరా కోసం కీలక నిర్ణయం**
**రూ.2 వేల కోట్లతో వాటర్ గ్రిడ్**

**హైదరాబాద్, జనవరి 21 (నిజాంయితి) :** హైదరాబాద్‌లో 24/7 తాగు నీటి సరఫరా కోసం వాటర్ బోర్డు రూ.2 వేల కోట్లతో వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేయనుంది. గోదావరి, మంజీర, కృష్ణా, సింగూరు జలాలను అనుసంధానించి, సాంకేతిక సమస్యలు తలెత్తినా నీటి సరఫరాకు అంతరాయం కలగకుండా ఈ గ్రిడ్‌ను రూపొందిస్తున్నారు. గతంలో రూ.8 వేల కోట్లతో ప్రతిపాదించిన ఓఆర్ఆర్ పైప్‌లైన్ నిర్మాణానికి బదులుగా ఈ హైదరాబాద్ వంటి మహానగరాల్లో ఏళ్లు గడుస్తున్న కొద్దీ జనాభా పెరుగుతుందే తప్ప తగ్గదు. అందుకు తగ్గట్టుగా నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వాలు అనేక సంస్కరణలు అమలు చేస్తుంటాయి. ఇక నగరవాసులను తీవ్రంగా ఇబ్బంది పెట్టే అతి ముఖ్యమైన సమస్యల్లో తాగు నీటి సరఫరా ఒకటి. ఇప్పటికీ నగరంలోని చాలా ప్రాంతాల్లో ప్రతి రోజూ తాగు నీటి సరఫరా జరగడం లేదు. రోజు విడిచి రోజు మాత్రమే తాగునీరు సరఫరా అవుతోంది.నగరవాసుల దాహార్తి తీర్చడం కోసం కృష్ణా, గోదావరి, సింగూరు, మంజీరా జలాలు సరఫరా అవుతున్నాయి. ఈ క్రమంలో వాటర్ బోర్డు అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. నగరంలో 24/7 తాగు నీటి సరఫరా చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇందుకోసం రూ. 2 వేల కోట్లతో వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేయబోతున్నారు.వాటర్ గ్రిడ్ ఏర్పాటులో భాగంగా గోదావరి, మంజీరా, కృష్ణా, సింగూరు జలాలను అనుసంధానం చేయనున్నారు. ఎక్కడైనా సాంకేతిక సమస్య తలెత్తినా సరే.. నగరంలో నీటి సరఫరాకు అంతరాయం కలగకుండా ఉండేలా ఈ గ్రిడ్‌ను డిజైన్ చేస్తున్నారు. దీనిలో భాగంగా ఔటర్ రింగ్ రోడ్డు (ూ==) వెంట కొత్తగా భారీ పైపులైన్ ఏర్పాటు చేయనున్నారు. దీని ద్వారా.. ఏడాదికి 20 టీఎంసీల తరలింపుతో పాటు.. ప్రతి రోజు 110 మిలియన్ గ్యాలన్ల నీటిని అదనంగా అందజేయవచ్చని అధికారులు అంచనా వేశారు.అయితే ఈ పైపులైన్ నిర్మాణంపై గత ప్రభుత్వం పెద్దగా శ్రద్ధ పెట్టలేదు. అప్పట్లో ఈ ప్రాజెక్టు కోసం రూ. 4,765 కోట్లు ఖర్చవుతుందని అధికారులు అంచనా వేశారు. కానీ ప్రస్తుతం పెరిగిన ధరలను పరిగణనలోకి తీసుకుంటే సుమారు రూ. 8 వేల కోట్లు ఖర్చవుతుందని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఇన్ని వేల కోట్లతో ఓఆర్ఆర్ వెంట కొత్త పైపులైన్ ఏర్పాటు చేయడం వాటర్ బోర్డుకు పెద్ద సవాల్‌గా మారింది. ఈ నేపథ్యంలో రింగ్ ఏర్పాటుకు అయ్యే భారీ ఖర్చును దృష్టిలో పెట్టుకుని.. దాని బదులుగా వాటర్ గ్రిడ్‌ను కేవలం రూ. 2 వేల కోట్లతోనే ఏర్పాటు చేయడానికి ప్రణాళిక



రూపొందిస్తున్నారు. భవిష్యత్తులో దశలవారీగా ఓఆర్ఆర్ చుట్టూ పైపులైన్ వేయాలని యోచిస్తున్నారు.హైదరాబాద్ నగరవాసుల కోసం కృష్ణా, మంజీరా, గోదావరి, సింగూరు జలాలతో పాటు గండిపేట, హిమాయత్ సాగర్ జలాలు కూడా కీలకం. అయితే వందల కిలోమీటర్ల దూరం నుంచి పంపింగ్ చేసి ఈ నీటిని తీసుకువస్తుండటం వల్ల ఎక్కడైనా పైపులైన్ దెబ్బతింటే పలు ప్రాంతాలకు సరఫరా నిలిచిపోతోంది. ఉదాహరణకు, ఇటీవల సింగూరు పైపులైన్ లీకేజీతో పలు ప్రాంతాల్లో నీటి సరఫరా నిలిచిపోయింది. అలాగే కృష్ణా పైపులైన్ల లీకేజీల వల్ల కూడా కొన్ని ఏరియాల్లో నీటి సరఫరా బంద్ చేశారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా వాటర్ గ్రిడ్ ఏర్పాటుకు వాటర్ బోర్డు ప్లాన్ చేసింది. త్వరలోనే అధికారులు దీని గురించి ప్రభుత్వానికి పూర్తిస్థాయి ప్రతిపాదనలు పంపనున్నారు.

గురువారం
జనవరి 22, 2026
TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# కాంగ్రెస్ పార్టీ ఖాళీ అవుతోందన్న ప్రచారాల్లో నిజం లేదు

## అసత్య ప్రచారాలను నమ్మవద్దు : లింగాల మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగేశ్వరరావు

**అచ్చంపేట, జనవరి 21 (నిజాయితి) :** నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజక వర్గంలోని లింగాల, శ్రీరంగాపూర్ గ్రామాలు, మండలంలో కాంగ్రెస్ పార్టీ ఖాళీ అవుతోందంటూ జరుగుతున్న ప్రచారాల్లో ఎలాంటి నిజం లేదని లింగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్త నాగేశ్వరరావు స్పష్టం చేశారు. టీపీసీసీ ఉపాధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ మరియు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగినేని శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు శ్రీరంగాపురం గ్రామంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందన్న విషయాన్ని ప్రతి కార్యకర్త గుర్తుంచుకోవాల న్నారు. కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు మన ప్రభుత్వం అండగా ఉంటుందని, భరోసాకూడా ఇస్తుందని ఆయన తెలిపారు.
బీఆర్ఎస్ పార్టీలో చేరారని ప్రచారం చేస్తున్న దాంట్లో నిజం లేదని, నాగర్‌కర్నూల్ జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే జనార్ధన్ రెడ్డి, లింగాల మండల టీఆర్ఎస్ నాయకుడు మాకం తిరుపతయ్య మొదటి నుంచీ బీఆర్ఎస్‌కు సానుభూతిపరులేనని పేర్కొన్నారు. ఇప్పటికే ఆ పార్టీలో ఉన్నవారే మళ్లీ పలు మార్లు కండువాలు మార్చుకుని 'భారీ గా చేరికలు'అని ప్రచారం చేసుకోవడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని ఆయన విమర్శించారు. శ్రీరంగాపురం గ్రామ సర్పంచ్ శ్రీశైలం మరియు కాంగ్రెస్ వార్డు సభ్యులు అందరూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నారని స్పష్టం చేశారు. పదవుల కోసం కాకుండా ప్రజల కోసం పనిచేసే



నిజమైన కాంగ్రెస్ శ్రేణులు పార్టీతోనే ఉన్నారని తెలిపారు. ప్రజా సంక్షేమ పథకాలు, ప్రజాపాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు చేస్తున్న మైండ్ గేమ్ ఇదని అన్నారు. ఎవరో వెళ్లినంత మాత్రాన కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి నష్టం లేదని, అధికారం, అభివృద్ధి రెండూ కాంగ్రెస్ చేతుల్లోనే ఉన్నాయని పేర్కొన్నారు. ఉనికి కోసం ఆరాటపడుతున్న నాయకుల మాటలను నమ్మి కార్యకర్తలు మోసపోవద్దని సూచించారు. కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక అని, వారికి ఏ సమస్య వచ్చినా ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ పార్టీ తరపున అండగా ఉంటారని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లింగాల పట్టణ సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మబుడ్డయ్య, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరమ్మ, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చెంచేటి శివ, వార్డు సభ్యుడు వెంకట్ నాయక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ నూతన భవనానికి భూమి పరిశీలన



**అచ్చంపేట, జనవరి 21 (నిజాయితి) :** నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజక వర్గం లోని ఉప్పునుంతల మండలం అయ్యవారిపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి భూమిని పరిశీలించారు. టీపీసీసీ ఉపాధ్యక్షులు, డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కట్ట అనంత రెడ్డి, గ్రామ సర్పంచ్ జిల్లెల్ల జగత్ రెడ్డి కలిసి భూమిని పరిశీలించారు. త్వరలోనే ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.
ఈ కార్యక్రమంలో గ్రామ డిప్యూటీ సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో విద్యార్థి మృతి ఘటనపై విచారణ చేపట్టిన ఆర్‌జేడి ఎం. సోమిరెడ్డి



**నాగర్‌కర్నూల్, జనవరి 21 (నిజాయితి) :** నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు మండలంలోని ఇంద్రకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థి లోకేష్ (14) విద్యుత్ ఘాతంతో మృతి చెందిన ఘటనపై హైదరాబాద్ ప్రాంతీయ విద్యాశాఖ సంచాలకులు (ఆర్జెడి) ఎం. సోమిరెడ్డి విచారణ చేపట్టారు.
బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖాధికారి రమేష్ కుమార్‌తో కలిసి ఆయన ఇంద్రకల్ పాఠశాలను సందర్శించి నిన్న దురదృష్టకర సంఘటనపై వివరాలు తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో మాట్లాడి ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు.
మంగళవారం ఉదయం పాఠశాల ప్రహరీకి ఆనుకొని ఉన్న విద్యుత్ స్తంభానికి సంబంధించిన బిగు తీగకు విద్యార్థి లోకేష్ చేయి తగలడంతో విద్యుత్ ఘాతానికి గురై కింద పడిపోయాడని ప్రధానోపాధ్యాయుడు వివరించారు. వెంటనే ఉపాధ్యాయులు విద్యార్థిని నాగర్‌కర్నూల్ జిల్లా ఆసుపత్రికి తరలించటం జరిగిందని, అప్పటికే విద్యార్థి మృతి చెందినట్లు నాగర్‌కర్నూల్ జనరల్ ఆసుపత్రి వైద్యులు నిర్ధారించినట్లు ఆర్‌జేడి సోమిరెడ్డికి వివరంగా తెలిపారు.
ఈ సందర్భంగా ఆర్జెడి ఎం. సోమిరెడ్డి మాట్లాడుతూ, పాఠశాల సమయాల్లో విద్యార్థులను బయటకు పంపరాదని, విద్యార్థుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు.
అనంతరం ఆయన నిన్న మృతి చెందిన విద్యార్థి సొంటె లోకేష్(14) కుటుంబాన్ని పరామర్శించారు. విద్యార్థి కుటుంబ ఆర్థిక పరిస్థితిని గమనించి తన సొంత నిధుల నుంచి రూ.20,000 నగదును ఆర్‌జేడి అందజేశారు. అలాగే విద్యుత్ శాఖ తరపున మరో రూ.20,000 నగదు సహాయంతో పాటు రూ.5లక్షల నష్టపరిహార చెక్కును విద్యార్థి కుటుంబానికి అందజేశారు.
ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి త్యాగరాజు గౌడ్, గ్రామ సర్పంచ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# శాసన సభ్యులతో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ క్యాలెండర్ ఆవిష్కరణ

**నాగర్‌కర్నూల్, జనవరి 21 (నిజాయితి) :** తెలంగాణ స్టేట్ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ నాగర్ కర్నూలు జిల్లా వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ను మంగళవారం రాత్రి స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే రాజెష్ రెడ్డి మాట్లాడుతూ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ప్రభుత్వ ఆఫీసులో ముఖ్యపాత్ర పోషిస్తున్నారనీ, ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరూ అంకితభావంతో పనిచేయాలని అన్నారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ ప్రతినెల వేతనాలు వచ్చేటట్లు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. యూనియన్ గౌరవాధ్యక్షులు వంకేశ్వరం నిరంజన్, జిల్లా అధ్యక్షులు రాంచందర్ జి.వర్కింగ్ ప్రెసిడెంట్ రామచంద్రయ్య, ఉపాధ్యక్షులు గుంపుల నరేష్,ట్రెజరర్ సందీప్. రాజశేఖర్,జనరల్ సెక్రెటరీ శ్రీను,నిరంజన్,ఆర్గనైజ్ సెక్రెటరీ బంగారయ్య,ఈ భూపతి కృష్ణ సాగర్, జయప్రకాష్,బాలస్వామి, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగుల సమస్యలు పరిష్కరించడానికి

## జిల్లా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలి

## ఐ.డి. ఒ .సి లో ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి, జనవరి 21 (నిజాయితి) :** జిల్లాలోని దివ్యాంగులకు ఉన్న సమస్యలు తెలుసుకొని పరిష్కరించడానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి బుధవారం ఐ.డి. ఒ.సి సమావేశ మందిరంలో ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. దివ్యాంగుల సమస్యలు దరఖాస్తు రూపములో ఇచ్చుకోడానికి జనవరి 21న ప్రత్యేక ప్రజావాణి నిర్వహించనున్నట్లు ఇదివరకే జిల్లాలోని దివ్యాంగులకు ఆయా మాధ్యమాల ద్వారా సమాచారం ఇవ్వడం జరిగింది.
దీనికి అనుగుణంగా బుధవారం జిల్లా సంక్షేమ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అందరూ జిల్లా అధికారుల సమక్షంలో ఐ.డి.ఓ. సి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రత్యేక ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ దివ్యాంగుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. సదరం సర్టిఫికెట్లు, పింఛన్లు, మూడు చక్రాల వాహనాలు, ఇందిరమ్మ ఇళ్లు, గృహ జ్యోతి, ఉపాధి తదితర మంజూరు చేయాల్సిందిగా కోరుతూ 140 మంది దివ్యాంగులు దరఖాస్తులు చేసుకున్నారు. అనంతరం పట్టణంలోని బాలసదనం కు పి.డి. డీఆర్డీఓ ఉమాదేవి తన స్వంత డబ్బుతో ఎలక్ట్రిక్ గ్రైండర్ ను కొని ఇవ్వగా అది జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా సంక్షేమ అధికారి అందుకున్నారు.
జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రత్యేక చొరవ తీసుకొని ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం పై సమాఖ్య అధ్యక్షుడు మీసాల మోహన్, దివ్యాంగులు కృత్జతలు తెలిపారు. ఇప్పటివరకు దివ్యాంగుల సమస్యల పట్ల ఇంతగా శ్రద్ధ ఏ కలెక్టర్ చూపించలేదని, వికలాంగుల సమస్యలు పరిష్కరిస్తున్నందుకు ఈరోజు చాలా సంతోషకరంగా ఉన్నట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, పి.డి. డీఆర్డీఓ ఉమాదేవి, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, జిల్లా అధికారులు ఉన్నారు.



# జడ్చర్లలో నకిలీ ఓట్ల కలకలం

- ఒకే ఇంటి నెంబర్‌పై 80 ఓట్లు నమోదు
- నకిలీ ఓట్లను వెంటనే రద్దు చేయాలని అధికారులకు వినతి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 20 (నిజాయితి) :** మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో నకిలీ ఓట్ల నమోదు కలకలం రేపుతోంది. జడ్చర్ల మున్సిపాలిటీ 4వ వార్డు గౌరిశంకర్ కాలనీలోని ఒకే ఇంటి నెంబర్‌పై 80 ఓట్లు నమోదైనట్లు గుర్తించిన నాయకులు అధికారులకు ఫిర్యాదు చేశారు.
ఈ ఘటనపై వెంటనే స్పందించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, నకిలీ ఓట్లను తొలగించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు బీఆర్ఎస్ నాయకులు పెద్ది వెంకటేష్ తెలిపారు.
గౌరిశంకర్ కాలనీలోని ఒకే ఇంటి నెంబర్‌పై ఒకే ఇంట్లో 80 మంది నివసిస్తున్నట్లుగా ఓటర్ల జాబితాలో నమోదు కావడం అనుమానాలకు తావిస్తోందన్నారు. ఇంటి నెంబర్ 31.89/7 నుంచి 31.89/52 వరకు సీరియల్‌గా నంబర్లు వేసి ఓట్ల ఎంట్రీ చేసినట్లు అధికారులు గుర్తించినట్టు సమాచారం.
కొద్ది నెలల్లో జడ్చర్ల మున్సిపాలిటీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఫేక్ ఓటర్లను వెంటనే తొలగించాలని అన్ని రాజకీయ పార్టీల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఈ అంశంపై రాష్ట్ర ఎన్నికల సంఘం, జిల్లా కలెక్టర్‌తో పాటు ఉన్నతాధికారులకు పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్నట్లు తెలుస్తోంది.
ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత కోసం నకిలీ ఓట్లను వెంటనే డిలీట్ చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల సైతం కోరుతున్నారు.



# రైతుల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం

## యాంత్రీకరణ పథకం రాయితీ పై యంత్రాల పంపిణీ కార్యక్రమం

### ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

**గద్వాల, జనవరి 21 (నిజాయితి) :** రైతుల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రము రైతు వేదిక లో జోగులాంబ గద్వాల జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు ఆధ్వర్యంలో వ్యవసాయ యాంత్రీకరణ పథకం రాయితీ పై యంత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా ధరూర్ మండలంలోని అర్హులైన16 మందికి లబ్ధిదారులకు ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా పత్రము ను వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా వ్యవసాయం యంత్రాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు దేశానికి అన్నం పెట్టేవాడు రైతు అని వ్యవసాయ రంగంలో ప్రస్తుతం టెక్నాలజీకి సంబంధించిన యంత్రాలను ఉపయోగించి రైతులు వ్యవసాయం చేయడం జరుగుతుందని వారికి ప్రభుత్వం తరఫున సబ్సిడీ లో వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా అర్హులైన రైతులకు సబ్సిడీ ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమం కోసం అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతుల అభ్యున్నత కు కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. గతంలో కూడా రైతులకు వ్యవసాయ పనిముట్లను అందించడం జరిగింది. అదేవిధంగా రైతులకు వ్యవసాయ ఉచితంగా విద్యుత్ అందజేస్తూ రైతులకు సబ్సిడీ ద్వారా వ్యవసాయ పనిముట్లను అందజేయడంతో రైతులు మంచి పంటలను పండించి రైతులకు మంచి గిట్టుబాటు ధర వచ్చే విధంగా ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు మాజీ జడ్పీ ఛైర్మన్ బండారి భాస్కర్ జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, మాజీ ఎంపీపీ విజయ్ మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, మాజీ ఆలయం కమిటీ ఛైర్మన్ వెంకట్రామిరెడ్డి , ఉప



సర్పంచ్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీరాములు, రంగస్వామి, యుగంధర్ గౌడ్, వ్యవసాయ శాఖ జిల్లా అధికారులు మండలం అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి కీర్తి ప్రతీకకు దక్కిన గౌరవం

## రాజగారి బంగ్లా పునరుద్ధరణకు రూ .10 కోట్లు నిధులు మంజూరు

## పాలిటెక్నిక్ కళాశాల వసతి గృహాలకు రూ. 13.కోట్ల15 లక్షలు

## ముఖ్యమంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి, జనవరి 21 (నిజాయితి) :** వనపర్తి జిల్లా కీర్తి ప్రతీకా 140 సంవత్సరాలకు పైగా ఘనకీర్తి గల వనపర్తి లోని రాజగారి బంగ్లా (రాజ మహాల్) వందల సంవత్సరాలైనా ఆదరణకు నోచుకోక శిథిలావస్థకు చేరుకుంటుందని గమనించిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి రాజమహాల్ పునరుద్ధరణ పై ప్రత్యేక దృష్టి సారించారు. వనపర్తి ఘన కీర్తని చాటి చెప్పే రాజుగారి బంగ్లాను కాపాడుకోవాలని తలచిన వనపర్తి శాసనసభ్యులు రాజుగారి బంగ్లా పునరుద్ధరణకై మొదటినుంచి దృష్టి సారించారు. పలుమార్లు బంగ్లా పునరుద్ధరణ కోసం చేపట్టవలసిన అంశాలపై పలువురి నిపుణులతో సమగ్ర పరిశీలనను నిర్వహించారు.
అనంతరం బంగ్లా పునరుద్ధరణ కోసం నివేదికలను తయారు చేసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి సమర్పించగా ఇందుకు సంబంధించిన ఆయన మొదటగా బంగ్లాలో కొనసాగుతున్న పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల ఇబ్బందులను తొలగించేందుకు వారికి బాలుర మరియు బాలికల ప్రతి గృహాల పునరుద్ధరణ కోసం రూ .13 కోట్ల 15 లక్షల ను ఇటీవల మంజూరు చేయించారన్నారు. రాజగారి బంగ్లా పునరుద్ధరణ కోసం నిధులు మంజూరు చేయాలని పలుమార్లు ఎమ్మెల్యే ముఖ్యమంత్రి ని కోరగా అందుకు స్పందించిన ఆయన రూ .10 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తూ బుధవారం జీవో జారీ చేశారన్నారు. వనపర్తి చరిత్రకు ఆనవాళ్లుగా మిగిలిపోయిన పూర్వ వైభవం రాజుగారి బంగ్లాను కాపాడుకునేందుకు ఎమ్మెల్యే చేసిన కృషికి వనపర్తి జిల్లా పరిధిలోని విద్యావేత్తలు, సంఘసంస్కర్తలు, సాహితీ వేత్తలు, కళాకారులు, నిపుణులు, ప్రజలు ప్రశంసించారు

# విద్యార్థుల భద్రతతో పాటు పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

## ఆర్‌జేడి ఎం. సోమిరెడ్డి

**నాగర్‌కర్నూల్, జనవరి 21 (నిజాయితి) :**
జిల్లాలో విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించటంతో పాటు పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేసేలా సెక్టోరియల్ అధికారులు, మండల విద్యాధికారులు పర్యవేక్షణ చేయాలని చేయాలని హైదరాబాద్ ప్రాంతీయ విద్యాశాఖ సంచాలకులు ఎం. సోమిరెడ్డి అన్నారు. అలాగే పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన అన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లాలో పర్యటించిన ఆయన, నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖ కార్యాలయాన్ని సందర్శించి జిల్లా విద్యాశాఖాధికారి రమేష్‌కుమార్‌తో కలిసి విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులతో సమావేశమయ్యారు. విద్యాశాఖ పరిధిలో చేపట్టిన పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆర్జెడి ఎం. సోమిరెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలను తరచుగా తనిఖీ చేసి విద్యాభివృద్ధికి మరింత కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన భోజనం అందేలా పర్యవేక్షణ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ప్రత్యేకంగా పాఠశాలల అభివృద్ధితో పాటు విద్యార్థుల ప్రమాణాలు పెంచేందుకు శ్రద్ధ వహించాలన్నారు. పీఎం శ్రీ నిధులను 100% వినియోగించిన పెద్దకొత్తపల్లి కేజీబీవీ ప్రత్యేక అధికారిని ఆర్జెడి సన్మానించారు అభినందించారు. జిల్లాలో పీఎం శ్రీ పాఠశాలల్లో 100% నిధులు వినియోగించి అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకునేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు చదువుతోపాటు ఆరోగ్యం క్రీడలు యోగా వంటి ఆరోగ్యకరమైన అంశాలపై శ్రద్ధ వహించేలా చూడాలన్నారు ఈ సమావేశంలో



సమగ్ర శిక్ష గణాంక అధికారి మధుసూదన్ రెడ్డి సెక్టోరియల్ అధికారులు షర్ఫుద్దీన్, నూరుద్దీన్, వెంకటయ్య, శోభారాణి, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, సుజాత, వెంకటేశ్వర్ల శెట్టి తదితరులు ఉన్నారు.

# ముున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటేస్తే

## జిల్లాలు రద్దవ్వడం ఖాయం: కేటీఆర్



**హైదరాబబాద్, జనవరి 21 (నిజాయితి) :**
మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటేస్తే జిల్లాలు రద్దవ్వడం ఖాయం: కేటీఆర్కేటీఆర్ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేస్తూ, మున్సిపల్ ఎన్నికల్లో ఓడిస్తేనే జిల్లాలు కాపాడతామని, రేవంత్ రెడ్డి జిల్లాల రద్దు కుట్ర చేస్తున్నారని హెచ్చరించారు.కాంగ్రెస్ పార్టీకి స్థానిక ఎన్నికల్లో ఓటేస్తే తెలంగాణలో ప్రస్తుతం ఉన్న జిల్లాలను రద్దు చేయడం ఖాయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో జరిగిన చేరికల కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలోని కాంగ్రెస్, బీజేపీ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ నేతలు ఢిల్లీకి సంచులు మోయడం తప్ప రాష్ట్ర ప్రజలకు చేసిందేమీ లేదని, సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికి 62 సార్లు ఢిల్లీకి వెళ్లడం కేవలం తన పదవిని కాపాడుకోవడానికే తప్ప రాష్ట్ర ప్రయోజనాల కోసం కాదని ఎద్దేవా చేశారు. మరోవైపు బీజేపీ నేతలు అమిత్ షా రాగానే చెప్పులు మోస్తున్నారని, ఈ రెండు పార్టీలకు ఓటేస్తే రాష్ట్రం అధోగతి పాలవ్వడం తథ్యమని మండిపడ్డారు. ఢిల్లీ పార్టీలకు అధికారం ఇస్తే తెలంగాణ ఆత్మగౌరవం తాకట్టు పెట్టాల్సి వస్తుందని, ప్రజలు ఈ విషయాన్ని గమనించి బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.
రానున్న మున్సిపల్ ఎన్నికలే లక్ష్యంగా రేవంత్ రెడ్డి జిల్లాల రద్దు కుట్రకు తెరలేపారని కేటీఆర్ ఆరోపించారు. పరిపాలన సౌలభ్యం కోసం కేసీఆర్ ఏర్పాటు చేసిన జిల్లాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తివేసే ప్రయత్నం చేస్తోందని, జనగామ, నారాయణపేట, వనపర్తి, సిరిసిల్ల వంటి జిల్లాల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

# అడిషనల్ కలెక్టర్ వెంకటరెడ్డి ఇంట్లో ఏసీబీ రైడ్స్ ....

మొదటి పేజీ తరువాయి

అలాగే ఒక వాణిజ్య దుకాణం రూ.60 లక్షలు, ఎనిమిది ఖాళీ స్థలాలు రూ.65 లక్షలు, 14.25 ఎకరాల వ్యవసాయ భూమి రూ.50 లక్షల విలువగా గుర్తించారు.
సోదాల్లో రూ.30 లక్షల నగదు స్వాధీనం చేసుకోగా, బ్యాంక్ ఖాతాల్లో రూ.44.03 లక్షల నిల్వలు ఉన్నట్లు తేలింది. అదనంగా రూ.11 లక్షల విలువైన గృహోపకరణాలు, రూ.40 లక్షల విలువైన మూడు నాలుగు చక్రాల వాహనాలు, 297 గ్రాముల బంగారు ఆభరణాలు (రూ.4.35 లక్షలు) కూడా ఏసీబీ అధికారులు గుర్తించారు.
ఇప్పటివరకు గుర్తించిన మొత్తం ఆస్తుల విలువ సుమారు రూ.7.69 కోట్లుగా అంచనా వేస్తుండగా, వాస్తవ మార్కెట్ విలువ ఇంకా ఎక్కువగా ఉండే అవకాశముందని అధికారులు తెలిపారు.
కేసు సంబంధించి విచారణ కొనసాగుతోందని ఏసీబీ అధికారులు వెల్లడించారు.రూ.60 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి. దీంతో రైతులంతా సంబరాలు చేసుకున్నారు. హనుమకొండ జిల్లాలోని దామెరకు చెందిన నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే రైతులు హనుమకొండ కలెక్టరేట్ ఎదుట బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. దీనికి కారమం తమను పట్టి పీడిస్తున్న అడిషనల్ కలెక్టర్ వెంకటరెడ్డిని ఏసీబీ అధికారులు పట్టుకోవడమే. రూ.60 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డికి రైతుల ఉసురు తగిలిందని గ్రీన్ ఫీల్డ్ హైవే రైతులు పేర్కొన్నారు. తమ భూములకు సరైన పరిహారం అందజేయకుండా అడ్డుకున్న వెంకట్ రెడ్డి ఏసీబీకి చిక్కడం సంతోషంగా ఉందన్నారు.

### కలెక్టరేట్‌లోనే లంచం తీసుకున్న అడిషనల్ కలెక్టర్

తెలంగాణలో అవినీతి నిరోధక శాఖ అధికారులు హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్‌గా, జిల్లా ఇన్‌చార్జ్ డీఈవోగా పనిచేస్తున్న వెంకట్ రెడ్డిని రూ.60 వేల లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ ఘటన శుక్రవారం హనుమకొండ కలెక్టరేట్‌లో జరిగింది. ఆయనతో పాటు జూనియర్ అసిస్టెంట్ మనోజ్‌ను కూడా అరెస్టు చేసిన ఏసీబీ, కలెక్టరేట్‌లో దాడులు చేసి ప్రాథమిక పరిశోధనలు పూర్తి చేసింది. ఈ కేసు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది, ఎందుకంటే కలెక్టర్ స్థాయి అధికారి అలాంటి అవినీతిలో చిక్కడం అరుదు.
హనుమకొండ జిల్లా కొత్తూరు లోని ఒక ప్రైవేట్ హైస్కూల్ అనుమతి పునరుద్ధరణ కోసం సంస్థ నిర్వాహకులు వెంకట్ రెడ్డిని సంప్రదించారు. ఈ ప్రక్రియలో వేగంగా పని చేయాలని, అడ్డంకులు లేకుండా అనుమతి ఇవ్వాలని కోరుకున్నారు. అయితే, వెంకట్ రెడ్డి రూ.60 వేల లంచం డిమాండ్ చేశాడు. ఈ డిమాండ్‌పై సంస్థ నిర్వాహకులు ఏసీబీకి కంప్లైంట్ చేశారు. ఈ కంప్లైంట్ ఆధారంగా ఏసీబీ ఋూా సాంబయ్య ఆధ్వర్యంలో ట్రాప్ వేసి, శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్‌లోనే లంచం స్వీకరిస్తుండగా వెంకట్ రెడ్డిని పట్టుకున్నారు. ఆయనతో పాటు ఈ లావాదేవీలో సహాయం చేసిన జూనియర్ అసిస్టెంట్ మనోజ్‌ను కూడా అరెస్టు చేశారు.
ఏసీబీ అధికారులు ఘటనా స్థలంలోనే రసాయన పరీక్షలు చేసి, లంచం డబ్బు వెంకట్ రెడ్డి చేతిలో ఉండటాన్ని ధృవీకరించారు. ఈ ఘటన తర్వాత కలెక్టరేట్‌లో రైడ్స్ చేసిన ఏసీబీ టీమ్ పలు ఆధారాలను స్వాధీనం చేసుకుంది. ఈ లావాదేవీకి సంబంధించిన డాక్యుమెంట్లు, మొబైల్ ఫోన్‌లు కూడా స్వాధీనం చేసుకున్నారు. అధికారులు వెంకట్ రెడ్డి రూమ్‌లోని డాక్యుమెంట్లు, కంప్యూటర్‌లు, ఫైళ్లను స్కాన్ చేశారు. ఈ రైడ్స్‌లో అదనపు ఆస్తులు లేదా మరిన్ని అవినీతి ఆధారాలు దొరికాయా అనేది ఇంకా స్పష్టం కాలేదు.
ఏసీబీ అవినీతి అధికారులపై చర్యలు తీసుకుంటోంది. రంగారెడ్డి జిల్లాలో ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ ఇంట్లో ఏసీబీ సోదాలు చేసి, రూ.100 కోట్లకు పైగా అక్రమ ఆస్తులు గుర్తించింది. ఇప్పుడు అడిషనల్ కలెక్టర్ స్థాయి అధికారి దొరికారు. ఆయన రైతుల్ని కూడా పీడించి పెద్ద ఎత్తున లంచాలు వసూలు చేశారని.. వారు చేసుకున్న సంబరాలతోనే అర్థం అవుతోంది.

# ఎమ్మెల్యేపై ఎంపీ దాడి.. ఖండించిన కేటీర్



**హైదరాబాద్, జనవరి 21 (నిజాయితి) :**
జోగులాంబ గద్వాల్ జిల్లా వడ్డేపల్లి మండలం పైపాడ్ గ్రామంలో అభివృద్ధి పనుల శంకుస్థాపన ఉద్రిక్తతకు దారితీసింది. కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. సీసీ రోడ్ల నిర్మాణ పనుల ప్రారంభోత్సవంలో ప్రొటోకాల్ వివాదం తలెత్తడంతో నాగర్ కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి, అలంపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే విజయుడిపై దురుసుగా ప్రవర్తించారు. శిలాఫలకం ఆవిష్కరణ అనంతరం కొబ్బరికాయ కొట్టే విషయంలో మొదలైన చిన్న వాగ్వాదం చిలికిచిలికి గాలివానలా మారి భౌతిక దాడి వరకు వెళ్లింది. ఈ క్రమంలో ఆగ్రహంతో ఊగిపోయిన మల్లు రవి "ఎవడ్రా నువ్వు" అంటూ ఎమ్మెల్యే విజయుడిపై చేయి చేసుకోవడం స్థానికంగా కలకలం రేపింది. అక్కడే ఉన్న పోలీసులు వెంటనే జోక్యం చేసుకుని ఇరువురినీ సముదాయించారు. సామాజిక మాధ్యమాల్లో ఈ వీడియోలు వైరల్ కాగా, ఘటనను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా పరిగణించారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులకు తావులేదని, దళిత ఎమ్మెల్యేపై దాడి చేయడం కాంగ్రెస్ అహంకారానికి నిదర్శనమని మండిపడ్డారు.అసలేం జరిగిందంటే... కార్యక్రమంలో భాగంగా ఎంపీ మల్లు రవి కొబ్బరికాయ కొట్టారు. ఆ వెంటనే అక్కడే ఉన్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కూడా కొబ్బరికాయ కొట్టేందుకు యత్నించారు. దీనిని ఎమ్మెల్యే విజయుడు అడ్డుకుంటూ, ప్రొటోకాల్ లేకుండా ఆయనెలా కొడతారని ప్రశ్నించారు. దీంతో తీవ్ర అసహనానికి గురైన మల్లు రవి విచక్షణ కోల్పోయి ఎమ్మెల్యేపైకి దూసుకెళ్లారు. ప్రజలు ఎన్నుకున్న శాసనసభ్యుడిని పట్టుకుని నెట్టివేస్తూ దాడికి దిగారు. అధికార పార్టీ ఎంపీ బహిరంగంగా ప్రతిపక్ష ఎమ్మెల్యేపై భౌతిక దాడికి దిగడం, దుర్భాషలాడటం చూసి అక్కడున్న వారంతా విస్మయానికి గురయ్యారు.ఈ ఘటనపై కేటీఆర్ స్పందిస్తూ కాంగ్రెస్ తీరును ఎండగట్టారు. ప్రతిపక్షాన్ని భయపెట్టేందుకు కాంగ్రెస్ నేతలు దిగజారి వ్యవహరిస్తున్నారని, చట్టం, రాజ్యాంగంపై వారికి ఏమాత్రం గౌరవం లేదని ఈ ఘటన రుజువు చేస్తోందన్నారు. మల్లు రవి తక్షణమే ఎమ్మెల్యేకు క్షమాపణ చెప్పాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత వహించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులపై దాడులు చేస్తే చూస్తూ ఊరుకోబోమని, ప్రజాస్వామ్య పద్ధతిలోనే గట్టిగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ప్రజల తీర్పుతో ఎదుర్కోలేకనే భౌతిక దాడులకు దిగుతున్నారని ధ్వజమెత్తారు.
ఆసక్తికరమైన విషయమేమిటంటే... గతంలో వీరిద్దరి మధ్య మంచి సాన్నిహిత్యం ఉండేది. 2025 జూన్‌లో ఎమ్మెల్యే విజయుడిని తన వాహనంలో తీసుకెళ్లడం, సన్మానాలు చేయడం వంటివి అప్పట్లో కాంగ్రెస్ లోనే దుమారం రేపాయి. మల్లు రవి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారంటూ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఏఐసీసీకి ఫిర్యాదు కూడా చేశారు. నాడు స్నేహంగా మెలిగిన వారే నేడు బద్ధ శత్రువులుగా మారి దాడులకు దిగడం చర్చనీయాంశమైంది. ఎంపీగా గెలిచినప్పటి నుంచి మల్లు రవి నియోజకవర్గంలో గ్రూపు రాజకీయాలను ప్రోత్సహిస్తూ విద్వేషాలు రెచ్చగొడుతున్నారని బీఆర్ఎస్ శ్రేణులు ఆరోపిస్తున్నాయి.

# పర్యావరణం పై గొడ్డలి వేటు

## - జడ్చర్ల బాలికల కళాశాలలో చెట్ల నరికివేత
## - ప్రిన్సిపల్ వైఖరి పై తీవ్ర విమర్శలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 21 (నిజాయితి) :**
మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని బాదేపల్లి ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాల ఆవరణలో దశాబ్దాలుగా పచ్చదనాన్ని పంచుతున్న చెట్లపై గొడ్డలి వేటు పడింది. 40 ఏళ్లుగా పచ్చదనాన్ని నీడను ఆక్సిజన్ ను అందించిన చెట్లను ఒక్కరోజులోనే నరికివేయడం ప్రకృతి ప్రేమికుల విచారానికి కారణమయ్యింది.
సుమారు 40 ఏళ్ల వయస్సు గల చెట్లు నేలకూలడంతో కళాశాల ప్రాంగణం ఎండలో మగ్గిపోతోంది.
చెట్లు నరికివేతతో బాలికలకు ఇబ్బందులు
చెట్ల తొలగింపుతో నీడ లేక తరగతులు నిర్వహించడం కష్టసాధ్యంగా మారిందని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో ఇది బాలికల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### ప్రిన్సిపల్ స్వంత నిర్ణయమా?

చెట్ల నరికివేత కళాశాల ప్రిన్సిపల్ స్వంత నిర్ణయంతోనే జరిగిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ కళాశాల ఆవరణలోని చెట్లను ఇలా తొలగించడం ఎంతవరకు సమంజసం అన్న ప్రశ్నలు ప్రజల నుంచి వెల్లువెత్తుతున్నాయి.
అటవీ శాఖ అనుమతులపై అనుమానాలు
చెట్లు నరికివేతకు అటవీ శాఖ అనుమతులు తీసుకున్నామని ప్రిన్సిపల్ వివరణ ఇచ్చినప్పటికీ, ప్రభుత్వ ఆస్తిలోని చెట్లను వ్యక్తిగతంగా నరికివేయడం, వాటిని ఉచితంగా తీసుకెళ్లడం చట్టబద్ధమేనా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.
పచ్చదనం మాటేమిటి?
ఒకవైపు ప్రభుత్వాలు పచ్చదనం పెంపుదలకు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంటే, మరోవైపు ప్రభుత్వ విద్యా సంస్థల ప్రాంగణాల్లోనే చెట్ల నరికివేత జరగడం విరుద్ధ చర్యగా పర్యావరణవేత్తలు విమర్శిస్తున్నారు.
చర్యలు ఎప్పుడో?
ఈ ఘటనపై ఉన్నత విద్యాశాఖ, అటవీ శాఖ ఉన్నతాధికారులు స్పందించి విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటారా? అన్నదానిపై పట్టణ ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



ఫైల్ ఫోటో చెట్లు ఉన్నప్పటిది



ప్రస్తుత ఫోటో చెట్లు కొట్టినంక



నీడ కరువై కారుకింద చేరిన విద్యార్థులు

# జడ్చర్ల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

**మహబూబ్‌నగర్ బ్యూరో. జనవరి 21 (నిజాయితి) :**
జిల్లా వైద్యాధికారి (డీఎంహెచ్‌వో) డా. కృష్ణ మంగళవారం జడ్చర్ల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను ఆయన సమగ్రంగా పరిశీలించారు. వైద్య సిబ్బంది హాజరు పట్టికను తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో, రోగులకు అందించే సేవలను మరింత మెరుగుపరచాలని సిబ్బందికి ఆదేశించారు. ప్రభుత్వ ఆరోగ్య సేవలపై ప్రజలకు నమ్మకం పెరిగేలా పనిచేయాలని సూచించారు. అలాగే మందుల లభ్యత, శుభ్రత, రోగుల నమోదు విధానం తదితర అంశాలను కూడా పరిశీలించినట్లు సమాచారం.ఈ కార్యక్రమంలో ఎంఎచ్‌ఎన్ ప్రోగ్రాం అధికారి డా.శివకాంత్, పట్టణ వైద్యాధికారి డా.మనుప్రియతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# 19వ వార్డులో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్



**మహబూబ్‌నగర్ బ్యూరో. జనవరి 21 (నిజాయితి) :**
19వ వార్డులో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్
మహబూబ్‌నగర్ బ్యూరో (జడ్చర్ల):
జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో మంగళవారం ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత, కమిషనర్ జి. లక్ష్మారెడ్డి పాల్గొని వార్డులో చేపడుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు.
ఈ సందర్భంగా వార్డులోని డ్రైనేజీలను శుభ్రపరచడంతో పాటు రోడ్లను శుభ్రం చేశారు. కాలనీలోని అన్ని ప్రాంతాలను పరిశీలించి పారిశుధ్య పరిస్థితులను సమీక్షించారు.
ఈ సందర్భంగా కమిషనర్ జి. లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తడిపొడి చెత్తను వేరు చేసి స్వచ్ఛ ఆటోల ద్వారా మున్సిపాలిటీకి అందించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. పట్టణాన్ని శుభ్రంగా ఉంచడంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని ఆయన తెలిపారు. కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ నరేష్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# సీఎం కప్ దరఖాస్తుకు నేడే చివరి గడువు – గ్రామీణ క్రీడాకారులకు అవకాశం

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 21 (నిజాయితి) :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్2025 పోటీలు గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు నిర్వహిస్తున్నట్లు జడ్చర్ల ఎంపీడీవో తెలిపారు.
గ్రామ పంచాయతీ (జీపీ) స్థాయి పోటీలు జనవరి 17 నుంచి 22, 2026 వరకు జరగనుండగా, మండల/మున్సిపల్ స్థాయి పోటీలు జనవరి 28 నుంచి 31, 2026 వరకు నిర్వహించనున్నట్టు తెలిపారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారుల సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ
రిజిస్ట్రేషన్ కు నేటితో గడువు ముగుస్తుందని,
క్రీడాకారులు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, రిజిస్ట్రేషన్ కాపీతో పాటు ఆధార్ కార్డు జిరాక్స్ సమర్పించాలని సూచించారు. సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాల్లో పోటీలు నిర్వహించడంతో పాటు దివ్యాంగుల కోసం పారా గేమ్స్ కూడా ఉంటాయని తెలిపారు.
అథ్లెటిక్స్, కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, ఫుట్‌బాల్, యోగా తదితర క్రీడాంశాల్లో పోటీలు జరగనున్నాయనీ తెలిపారు. పాల్గొనాలనుకునే క్రీడాకారులు తమ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులను సంప్రదించవచ్చని, లేదంటే



య్స్ట్.వశ్రీఖఅస్త్రుఋ.స్త్రశీఱ.ఱఅ వెబ్‌సైట్‌లో నేరుగా రిజిస్టర్ చేసుకోవచ్చని సూచించారు. గ్రామస్థాయిలో అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొనేలా అవగాహన కల్పించాలని సర్పంచ్‌లకు సూచనలు జారీ చేసినట్లు తెలిపారు.

# మహా కూటమి దిశగా అమరచింత రాజకీయ పార్టీలు ప్రజా సంఘాల నేతలు

అమరచింత మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ సిపిఐ ఇతర పార్టీలు మహా కూటమిగా ఏర్పడి ఎన్నికల బరిలో దిగేందుకు కాంగ్రెస్ పార్టీ కల్లు గీత విభాగం రాష్ట్ర చైర్మన్ నాగరాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి అయుబ్ ఖాన్, పట్టణ నాయకులు అరుణ్ తదితరులు ఈరోజు అమరచింత సిపిఐ కార్యాలయానికి చేరుకొని సిపిఐ జిల్లా కార్యదర్శి కే.విజయ రాములు, మండల కార్యదర్శి అబ్రహం, భాస్కర్, పట్టణ



కార్యదర్శి రవీందర్, శ్యామ్ సుందర్ తదితరులతో ప్రతిపాదించారు. వివిధ వార్డుల్లో పోటిపై సూత్ర ప్రాయంగా చర్చలు జరిపారు . సిపిఐ జిల్లా కమిటీలో చర్చించి తమ నిర్ణయం తేయజేస్తాం అని సీపీఐ నాయకులు అన్నారు.

# నన్ను హత్య చేస్తే ఇరాన్ మిగులదు -ట్రంప్

**హైదరాబాద్, జనవరి 21 (నిజాయితి) :**
ఇరాన్ తనను హత్యచేస్తే , అమెరికా ఏకంగా మొత్తం ఇరాన్‌నే తుడిచిపెట్టేస్తుందని ట్రంప్ హెచ్చరించారు. ప్రస్తుత దశలో ఇరాన్ అమెరికా మధ్య యుద్ధ వాతావరణం నెలకొని ఉంది. ఈ దశలో అమెరికా అధ్యక్షులు ట్రంప్ న్యూనేషన్స్ కేటి పాల్గిచ్‌కు ఇంటర్వ్యూ ఇచ్చారు. తనకు ఇరాన్ ఎటువంటి హాని తలపెట్టినా , ఇకపై ఇరాన్ అనేది ఈ భూమిపై ఉండకుండా పోతుందని ట్రంప్ మంగళవారం ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. ఇరాన్‌ను శిక్షించేందుకు అవసరం అయిన ఆదేశాలను తాను ప్రెసిడెంట్‌గా ఇప్పటికే ఇచ్చినట్లు వివరించారు. ఖమేనీ, అమెరికా ప్రెసిడెంట్ మధ్య పరస్పర ఘాటు హెచ్చరికలు వెలువడుతున్నాయి. ఇరాన్ అశాంతికి ట్రంప్ కారణం అని ఇటీవల ఖమేనీ విమర్శించారు. కాగా తమ దేశ సుప్రీం నేత అయాతుల్లా అలీ ఖమేనీపై ఎటువంటి చర్య తీసకుకున్నా ఊరుకునేది లేదని ఇరాన్ హెచ్చరించింది. తమ నేతపై ఎటువంటి దాడికి దిగే చేతిని అయినా తాము నరికివేయడమే కాకుండా, అటువంటి వారి ప్రపంచాన్ని పూర్తిగా తగులబెడుతామని ఇరాన్ సాయుధ బలగాల అధికార ప్రతినిధి అబోల్ఫజల్ షెకర్చి హెచ్చరించారు. అంతకు



ముందు ఖమేనీ పాలన ముగియాలని, అప్పుడే ఇరాన్‌కు శాంతి అని ట్రంప్ చెప్పారు. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు ఈ ఇంటర్వ్యూలో ట్రంప్ తీవ్రస్థాయి వ్యాఖ్యలు వెలువడ్డాయి.

# వీధికుక్కలను చంపడాన్ని సహించబోం: మంత్రి సీతక్క

**ములుగు, జనవరి 21 (నిజాయితి) :**
కొన్ని గ్రామ పంచాయతీల్లో వీధి కుక్కలకు విష ప్రయోగం చేసి చంపినట్లు తమ దృష్టికి వచ్చిందని, ఈ ఘటనల పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. సంబంధిత ఘటనలపై ఇప్పటికే పోలీసు కేసులు నమోదు చేసి సమగ్ర విచారణ జరుపుతున్నారని ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. వీధి కుక్కల బెడద ఉందన్న నెపంతో అమానుషంగా కుక్కలను చంపడం చట్టవిరుద్ధం మాత్రమే కాదు, మానవత్వానికి పూర్తిగా విరుద్ధమని, ఇలాంటి చర్యలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. మూగజీవాలను విషం పెట్టి చంపడం వంటి దారుణమైన చర్యలు పూర్తిగా నేరమని, దీనికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కొన్ని గ్రామాల్లో వీధి కుక్కల సంఖ్య పెరిగి ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయనే విషయం స్థానిక సర్పంచుల దృష్టికి రావడం సహజమేనని, అయితే ఆ సమస్యకు పరిష్కారం అనేది చట్టబద్ధమైన, శాస్త్రీయమైన, మానవీయమైన మార్గాల్లోనే చేయాలి తప్ప అతి దారుణమైన నిర్ణయాలు
తీసుకోవడం సమంజసం కాదని హితవు పలికారు. వీధి కుక్కల నియంత్రణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా టీకాలు, కుటుంబ నియంత్రణ (స్టెరిలైజేషన్) వంటి



శాస్త్రీయ పద్ధతులను తప్పనిసరిగా అనుసరించాలని సూచించారు. మూకుమ్మడిగా విషం పెట్టి చంపడం వంటి చర్యలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదయోగ్యం కావని స్పష్టం చేశారు. ప్రభుత్వం తరపున ఈ వ్యవహారాన్ని అత్యంత సీరియస్‌గా తీసుకుంటున్నామని. బాధ్యులపై ఎలాంటి మినహాయింపులు లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని గ్రామ పంచాయతీలకు ఇప్పటికే స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు. ఎవరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోకుండా, వీధి కుక్కల వల్ల సమస్యలు ఉంటే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, మానవీయత, చట్టబద్ధత, శాస్త్రీయతే ప్రభుత్వ విధానం అని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

# సింగరేణి కాంట్రాక్టులు బిఆర్‌ఎస్ హయాం నాటివే..! మహేష్‌కుమార్ గౌడ్




**హైదరాబాద్, జనవరి 21 (నిజాయితి) :**
గత పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ చేసిన అవినీతి చిట్టా ఒక్కొక్కటిగా బయటకు వస్తుంటే, ఆ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లుతున్నారని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. బుదవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. సింగరేణి కాలరీస్‌లో కాంట్రాక్ట్ విషయంలో సృజన్‌రెడ్డికి లబ్ధి చేకూరుస్తున్నారంటూ కేటీఆర్, హరీష్‌రావు చేస్తున్న ఆరోపణలు 'పసలేనివి' కొట్టిపారేశారు. సృజన్‌రెడ్డికి దక్కిన కాంట్రాక్టులన్నీ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే వచ్చినవని, కాంగ్రెస్ ఇచ్చినవి కావని స్పష్టం చేశారు. సృజన్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బంధువు కావచ్చు, కానీ నిబంధనల ప్రకారమే ఆయనకు గతంలో టెండర్లు దక్కాయని తెలిపారు. కేవలం బంధువు అయినంత మాత్రాన కాంట్రాక్టులు చేయకూడదనే నిబంధన ఎక్కడా లేదని అన్నారు. 'మీ దగ్గర నిజాలుంటే చర్చకు రండి, మేము సిద్ధంగా ఉన్నాం.
అనవసరంగా కాంగ్రెస్ మీద బురదజల్లి పారిపోవాలని చూడకండి' అని సవాల్ విసిరారు. ఇక ఫోన్ ట్యాపింగ్ ఒక భయంకర నేరం. రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై తీవ్రంగా స్పందించారు. కేవలం రాజకీయ నాయకులవే కాకుండా, బడా వ్యాపారవేత్తలు, సినీనటుల వ్యక్తిగత విషయాల్లోకి కూడా దూర్చి వారిని బెదిరించారని ఆరోపించారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలను సైతం నమ్మకుండా వారి ఫోన్లను కూడా ట్యాపింగ్ చేసిన ఘనత బీఆర్ఎస్‌దేనని పేర్కొన్నారు. ఈ నేరంలో ఎంతటి వారు ఉన్నా వదిలిపెట్టేది లేదని, ప్రభుత్వం చట్టపరంగా ముందుకు వెళ్తుందని స్పష్టం చేశారు. తెలంగాణను ఆర్థికంగా చిన్నాభిన్నం చేసి, రాష్ట్రాన్ని దోపిడీకి గురిచేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అన్ని శాఖల్లో పారదర్శకత కోసం కొత్త మార్గదర్శకాలను తీసుకొచ్చామని, గతంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ఎన్నికల లబ్ధి కోసం అడ్డగోలుగా ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని ఆయన హెచ్చరించారు.

నిజామాబాద్ కార్పొరేషన్‌పై కాంగ్రెస్ జెండా ఖాయం.. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో నిజామాబాద్ కార్పొరేషన్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గత రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులే తమను గెలిపిస్తాయన్నారు. బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్, ఎమ్మెల్యేలు ధనపాల్ సూర్యనారాయణ, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డిలు కేవలం దేవుడి పేరు చెప్పుకుని రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. 'దేవుడి పేరు, శ్రీరాముని నామం స్మరించకుండా దమ్ముంటే ఎన్నికల బరిలోకి రావాలి. కేవలం అభివృద్ధి ప్రాతిపదికన ఓట్లు అడిగితే వీరికి పదివేల ఓట్లు కూడా రావు' అని సవాల్ విసిరారు. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ తన జిల్లాకు స్మార్ట్ సిటీని తెచ్చుకున్నారు. నిజామాబాద్ కంటే తక్కువ జనాభా, ఆలస్యంగా మున్సిపాలిటీ అయిన కరీంనగర్ స్మార్ట్‌సిటీగా రూపుదిద్దుకుంటుంటే..

అరవింద్ ఎందుకు స్మార్ట్ సిటీని తీసుకురలేకపోతున్నారని ప్రశ్నించారు. రెండోసారి ఎంపీగా గెలిచిన అరవింద్ ఈ జిల్లాకు ఏం తెచ్చారు?' అని సూటిగా ప్రశ్నించారు. నిజామాబాద్ అభివృద్ధిని గాలికొదిలేసి కాలక్షేపం చేస్తున్నారని మండిపడ్డారు. ఎంపీ అరవింద్ ప్రస్తుతం అనుభవిస్తున్న స్థాయి, హోదా అంతా కాంగ్రెస్ పెట్టిన బిక్షేనని, విమర్శలు చేసే ముందు తన గతాన్ని ఆత్మ పరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. తన పుట్టుపూర్వోత్తరాలు మర్చిపోయి మాట్లాడుతున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. డి. శ్రీనివాస్ కాంగ్రెస్‌లో ఉండబట్టే మీ కుటుంబానికి ఈ ఆర్థిక స్థితిగతులు, గౌరవం దక్కాయి. మీ తండ్రి కాంగ్రెస్‌లో లేకపోతే ఈరోజు మీరు ఈ స్థాయిలో ఉండేవారా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు నగేష్‌రెడ్డి, నగర అధ్యక్షుడు బొబ్బిలి రామక్రిష్ణ, తాహిర్ బిన్ హందాని,గడుగు గంగాధర్, శేఖర్ గౌడ్,రాంభూపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే విజయుడును కొట్టలేదు, తిట్టలేదు : ఎంపీ మల్లు రవి



**హైదరాబాద్, జనవరి 21 (నిజాయితి) :**
బిఆర్ఎస్ ఎమ్మెల్యే విజయుడును నేను కొట్టలేదు, తిట్టలేదు, అనవసరంగా నాపై దుష్ప్రచారం చేస్తున్న వారు వెంటనే క్షమాపణ చెప్పకపోతే గాంధీ మార్గంలో నిరాహార దీక్ష చేపడతా&" అని నాగర్ కర్నూలు కాంగ్రెస్ ఎంపీ డాక్టర్ మల్లు రవి తెలిపారు. ఎమ్మెల్యే విజయుడు తాను అన్నాదమ్ముల్ల వలే కలిసి ఉంటామని ఆయన బుధవారం ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ అన్నారు.మంగళవారం అలంపూర్ నియోజకవర్గంలో పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఉండడంతో తాను ఎమ్మెల్యే విజయుడు కలిసి పాల్గొన్నామని ఆయన తెలిపారు. విజయుడు బిఆర్ఎస్ నుంచి గెలుపొందినా ప్రజాస్వామ్యంలో ఒకే పార్టీ నుంచి గెలవాల్సిన అవసరం లేదన్నారు. ఇద్దరమూ గెలుపొందినప్పటి నుంచి ప్రజల కోసం పని చేయాలన్న తపనతో ఉన్నామని ఆయన చెప్పారు. కాగా వడ్డేపల్లి మున్సిపాలిటీలో శంకుస్థాపనం చేసేప్పుడు ఎమ్మెల్యే ముందుగా కొబ్బరి కాయ కొట్టిన తర్వాతే తాను కొట్టానని అన్నారు. తాను ప్రొటోకాల్ గురించి పట్టించుకోలేదని ఆయన తెలిపారు.ఈ సమయంలో ఎమ్మెల్యే అనుచరులమని చెప్పి కొందరు వచ్చి కొబ్బరి కాయల బస్తా ను లాక్కొని ఇక్కడ ఎవరూ ఉండడానికి వీల్లేదంటూ గొడవ చేశారని ఆయన చెప్పారు.

ప్రొటోకాల్ ప్రకారమే కొబ్బరి కాయలు కొట్టిస్తానని తాను వారికి చెప్పానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం తర్వాత కూడా వారు ఇలాగే కొబ్బరి కాయలు గుంజుకున్నారని ఆయన చెప్పారు. దీంతో ఇరు పార్టీల నాయకులు ఆగలేదని, పోలీసులు కొంత దూరంలో ఉన్నారని ఆయన తెలిపారు. ఇదే పరిస్థితి కొనసాగితే ఇరు పార్టీల కార్యకర్తల మధ్య ఘర్షణ జరుగుతుందని తాను భావించి పోలీసులను పిలిచి కొంత గట్టిగా మాట్లాడానని అన్నారు. గొడవ జరగకుండా ఉండేందుకు తాను ఎమ్మెల్యేను కాస్త పక్కకు తీసుకెళ్ళానని ఆయన తెలిపారు. అంతేతప్ప తాను విజయుడిని ఒక్క మాట అనలేదని, కొట్ట లేదని డాక్టర్ మల్లు రవి వివరించారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యేనే అడిగి తెలుసుకోవాలని ఆయన అన్నారు. దళితునిపై దాడి జరిగినట్లు దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన తెలిపారు. తప్పుడు ప్రచారం చేసిన ఒక పత్రికకు చెందిన యజమాన్యం, బిఆర్ఎస్ నాయకులూ వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తాను పార్టీ అధిష్టానం అనుమతి తీసుకుని గాంధీ మార్గంలో నిరాహార దీక్ష చేపడతానని డాక్టర్ మల్లు రవి హెచ్చరించారు.

# కాకినాడ పీబీసీ కాల్వలో స్పిరిట్ లారీ బోల్తా ప్రజలకు అధికారుల హెచ్చరికలు



**కాకినాడ, జనవరి 21:** తొండంగి మండలం ఏవీ నగరం పీబీసీ కాల్వలో ఓ స్పిరిట్ లారీ అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో కాల్వలో స్పిరిట్ కలిసిపోయి నీరంతా కలుషితమైంది. పీబీసీ కాల్వ ద్వారా తొండంగి మండలంలోని 16 గ్రామాలకు తాగునీటి సరఫరా అవుతోంది. ఈ ప్రమాదం వల్ల ఏవీ నగరం పంపింగ్ స్కీమ్ నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉంది. విషయం తెలిసిన వెంటనే అధికారులు అప్రమత్తమయ్యారు. తాత్కాలికంగా ఆ నీటిని తాగవద్దని ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. ఈ విషయమై తుని నియోజకవర్గ ఎమ్మెల్యే యనమల దివ్య స్పందించారు. అధికారులతో మాట్లాడి ప్రత్యామ్నాయ నీటి సరఫరా ఏర్పాట్లు చేయమని సూచించారు. శుభ్రమైన తాగునీరు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఇది ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన విషయం కావడంతో.. సమస్యా పరిష్కారం కోసం అధికారులతో ఎమ్మెల్యే చర్చలు నిర్వహించారు. ప్రస్తుతం.. కాల్వలో నీటిని శుభ్రం చేసే పనులు, ప్రత్యామ్నాయ సరఫరా ఏర్పాట్లు చేస్తున్నారు అధికారులు. ప్రజలు హెచ్చరికలను పాటించి, బాటిల్ వాటర్ లేదా ఇతర సురక్షిత మార్గాల్లో తాగునీటిని వాడాలని సూచిస్తున్నారు. ఈ సమస్య త్వరగా పరిష్కారమయ్యేలా అధికారులు చర్యలు చేపట్టారు.

# ఏపీ లిక్కర్ కేసు సుప్రీం కోర్టులో నిందితులకు ఎదురుదెబ్బ



**న్యూఢిల్లీ, జనవరి21 :** ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో నిందితులకు సుప్రీంకోర్టులో గట్టి షాక్ తగిలింది. ట్రయల్ కోర్టు మంజూరు చేసిన డీఫాల్ట్ బెయిల్‌ను రద్దుచేస్తూ.. హైకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును సుప్రీం న్యాయస్థానం సమర్థించింది. నిందితులు దాఖలు చేసిన పిటిషన్?ను కొట్టివేస్తూ, రెగ్యులర్ బెయిల్ కోసం ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాలివే. ఈ కేసు నేడు సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ముందుకు విచారణకు వచ్చింది. నిందితులు కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, బాలాజీ గోవిందప్ప హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. హైకోర్టు ఇచ్చిన తీర్పులో తాము జోక్యం చేసుకోలేమని ఈ మేరకు ధర్మాసనం స్పష్టం చేసింది. నిందితులు తమకు బెయిల్ కావాలంటే సంబంధిత ట్రయల్ కోర్టులోనే రెగ్యులర్ బెయిల్ పిటిషన్ వేసుకోవాలని ఆదేశించింది. మధ్యంతర రక్షణ పొడిగింపుఅయితే.. ఈ కేసులో నిందితులకు తక్షణమే అరెస్ట్ ముప్పు లేకుండా కొంత ఉపశమనం కలిగించింది సుప్రీం కోర్టు. గతంలో (నవంబర్ 26న) సుప్రీంకోర్టు ఇచ్చిన మధ్యంతర రక్షణ ఉత్తర్వులు ప్రస్తుతం కొనసాగుతాయని తెలిపింది. ఒకవేళ ట్రయల్ కోర్టులో బెయిల్ రాకపోతే.. తిరిగి హైకోర్టును ఆశ్రయించేందుకు వీలుగా నిందితులకు నాలుగు వారాల పాటు మధ్యంతర రక్షణ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అంటే వచ్చే నెలరోజుల వరకు వారికి అరెస్ట్ నుంచి రక్షణ ఉంటుంది. అసలు వివాదం ఏమిటి?ఏపీ లిక్కర్ కేసులో దర్యాప్తు సంస్థలు సకాలంలో ఛార్జ్?షీట్ దాఖలు చేయలేదని పేర్కొంటూ ట్రయల్ కోర్టు నిందితులకు 'డీఫాల్ట్ బెయిల్' మంజూరు చేసింది. అయితే.. దీనిపై ఏపీ ప్రభుత్వం(సిట్) హైకోర్టును ఆశ్రయించింది. ఈ కేసు తీవ్రతను పరిగణనలోకి తీసుకుని హైకోర్టు ఆ డీఫాల్ట్ బెయిల్?ను రద్దు చేసింది. నిందితులు దీనిని సవాల్ చేసినప్పటికీ.. సుప్రీంకోర్టు, హైకోర్టు నిర్ణయమే సరైనదని అభిప్రాయపడింది.

# టీడీపీ నేత బంగారయ్య హత్య కేసును ఛేదించిన పోలీసులు వైసీపీ నేతల అరెస్ట్



**కాకినాడ, జనవరి21 :** కోటనందూరు మండలం అల్లిపూడి గ్రామంలో జరిగిన తెలుగుదేశం పార్టీ నేత బంగా రయ్య హత్య కేసులో ఏపీ పోలీసులు వేగంగా స్పందించారు. రాజకీయ కక్షల నేపథ్యంలో జరిగిన ఈ దారుణ హత్యకు సంబంధించి 12 మంది నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హత్యకు కారణా లివే. పెద్దాపురం డీఎస్పీ శ్రీహరి రాజు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈ హత్యకు పాత కక్షలే ప్రధాన కారణమని వెల్లడించారు. ఈ నెల 16న రాత్రి నిందితులు ముందస్తు పథకం ప్రకారం మాటువేసి కత్తులు, రాడ్లతో టీడీపీ నేతలపై దాడికి తెగబడ్డారని తెలిపారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన బంగారయ్య.. ప్రాణాలు కోల్పోయారని చెప్పుకొచ్చారు. నిందితుల వివరాలివే. అరెస్ట్ అయిన 12 మంది నిందితులు అధికారికంగా వైసీపీకి చెందిన నేతలుగా గుర్తించారు. ప్రధాన నిందితుడైన కోటనందూరు మండలం వైసీపీ మండల అధ్యక్షుడు చింతకాయల చినబాబు ఈ హత్యలో ప్రధాన సూత్రధారిగా ఉన్నారని పోలీసులు నిర్ధారించారు. మిగిలిన 11 మంది కూడా స్థానిక వైసీపీ కార్యకర్తలు, నాయకులని పోలీసులు తెలిపారు. తుని వీధుల్లో నడిపించుకుంటూ. సాధారణంగా నిందితులను వాహనాల్లో తరలించే పోలీసులు.. ఈ కేసులో మాత్రం భిన్నంగా వ్యవహరించారు. నిందితులందరినీ తుని పట్టణంలోని ప్రధాన రహదారిపై పోలీసులు నడిపించారు. ప్రజలందరూ చూస్తుండగా నిందితులను రోడ్డుపై నడిపించుకుంటూ తీసుకెళ్లడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. నేరగాళ్లలో భయం పుట్టించేందుకే పోలీ సులు ఈ చర్య తీసుకున్నట్లు తెలుస్తోంది. రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ. టీడీపీ నేత బంగారయ్య హత్యతో అల్లిపూడి గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నిందితులు వైసీపీకి చెందిన కీలక నేతలు కావడంతో రాజకీయం గానూ ఈ కేసు ప్రాధాన్యం సంతరించుకుంది. పోలీసులు.. ఆ గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కోర్టుకు నిందితులు. అరెస్ట్ చేసిన 12 మంది నిందితులను కోర్టులో హాజరుపరిచి, రిమాండ్?కు తరలించనున్నారు. హత్యకు వాడిన ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఇంకా ఎవరి ప్రమేయమైనా ఉందా అనే కోణంలో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. రాజకీయ కక్షలు నిండు ప్రాణాలను బలితీసుకోవడం పట్ల సామాన్య ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని మృతుడి కుటుంబ సభ్యులు, టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు.

# చట్ట సభల్లో నో వర్క్ నో పే స్పీకర్ అయ్యన్న సంచలన కామెంట్స్



**అమరావతి, జనవరి 21:** లక్నోలో జరుగుతున్న అఖిల భారత సభాపతుల సమావేశంలో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. 'నో వర్క్.. నో పే' అనే విధానం చట్టసభల్లోనూ రావాలని ఆయన అన్నారు. దానికి అనుగుణంగా చట్టం చేయాలని.. దానికి సభాపతుల సదస్సులో తీర్మానం చేయాలని ఆయన ప్రతిపాదించారు. ఆయా విభాగాల్లో ఉద్యోగులు విధులకు హాజరు కాకపోతే.. సంబంధిత అధికారులు క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం సహా వారి వేతనాలు నిలిపి వేస్తున్నారన్నారు. మరి తాము ఎన్నుకున్న ఎమ్మెల్యేలు సభకు రానప్పుడు ఎందుకు చర్యలు తీసుకోరని ప్రజలు ప్రశ్నిస్తున్నారని అయ్యన్న తెలిపారు. 2024 ఎన్నికల తర్వాత అసెంబ్లీకి ఒక్కరోజు కూడా రానివారు ఉన్నారని.. కనీసం సభలో జరిగే ప్రశ్నోత్తరాలు, చర్చల్లోనూ పాల్గొనడం లేదని ఏపీ స్పీకర్ పేర్కొన్నారు. దీనివల్ల తమను ఎన్నుకున్న ప్రజలకు అన్యాయం చేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. ఇలా సభకు హాజరు కాకపోవడం వలన ప్రజల దృష్టిలో సభ్యులు చులకనవుతున్నారని చెప్పుకొచ్చారు. సభకు హాజరు కాకుండానే వారు వేతనాలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ సమస్య పరిష్కారంగా.. 'నో వర్క్.. నోపే' విధానానికి అనుగుణంగా చట్టం చేయాలని.. అఖిల భారత సభాపతుల సదస్సులో తీర్మానం చేయాలని కోరారు. సభకు రానివారిని రీకాల్ చేసే హక్కు ప్రజలకు కల్పించేలా చట్టం చేయాలని ఏపీ స్పీకర్ ప్రతిపాదించారు.

# ఏపీ లిక్కర్ కేసులో నిందితులకు సిట్ కస్టడీ





**విజయవాడ, జనవరి21 :** ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ కేసు విచారణలో సిట్ అధికారులు వేగం పెంచారు. రిమాండ్ ఖైదీలుగా ఉన్న నిందితులను విచారించడం ద్వారా ఈ కుంభకోణంలో ఎవరెవరి హస్తం ఉంది? నిధుల మళ్లింపు ఎలా జరిగింది.? అనే కోణంలో సిట్ అధికారులు ఆధారాలు సేకరిస్తున్నారు. నిందితుల కస్టడీ వివరాలివే.. విజయవాడ కోర్టు ఆదేశాల మేరకు ఇద్దరు ప్రధాన నిందితులను సిట్ అధికారులు విచారిస్తున్నారు. రోనక్ కుమార్: రోనక్ కుమాంను మూడు రోజుల పాటు సిట్ కస్టడీకి కోర్టు అనుమతించింది. రోనక్ కుమార్‌ను సిట్ కార్యాలయానికి తరలించి, ప్రత్యేక బృందాలు విచారణ జరుపుతున్నాయి. మద్యం సరఫరా, లైసెన్సుల మంజూరులో జరిగిన అవకతవకలపై ఆయనను ప్రశ్నించే అవకాశం ఉంది. అనిల్ చోక్రా: అనిల్ చోక్రాను ఒక రోజు పాటు విచారించేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. అయితే.. భద్రతా కారణాల దృష్ట్యా అనిల్ చోక్రాను విజయవాడ జిల్లా జైల్లోనే విచారించాలని నిర్ణయించారు. తాజా సమాచారం ప్రకారం.. సిట్ అధికారులు ఇప్పటికే విజయవాడ జిల్లా జైలుకు చేరుకుని అనిల్ చోక్రాను విచారిస్తున్నారు. ఈ విచారణలో పలు కీలక అంశాలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. లిక్కర్ పాలసీలో జరిగిన లోపాలు, ఇతర నిందితులతో ఉన్న సంబంధాల గురించి సిట్ అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. మరోవైపు.. గుంటూరు జైల్లో ఉన్న మరికొంత మంది రిమాండ్ ఖైదీల గురించి కూడా సమాచారం సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. కేసు నేపథ్యమిదే. జగన్ హయాంలో మద్యం అమ్మకాలు, కంపెనీలకు చెల్లింపులు, డిజిటల్ పేమెంట్లకు సంబంధించిన లావాదేవీల్లో భారీ అక్రమాలు జరిగినట్లు ఆరోపణలున్నాయి. నాణ్యత లేని మద్యం సరఫరా చేసిన కంపెనీలకు ఏ ప్రాతిపదికన అనుమతులు ఇచ్చారు? అనే విషయంపై సిట్ అధికారులు ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. మద్యం దుకాణాల్లో కేవలం నగదు రూపంలోనే లావాదేవీలు జరగడం వెనుక ఉన్న వ్యూహం ఏమిటి? అని నిందితులను నిలదీస్తున్నారు. మద్యం వ్యాపారంలో రాజకీయ నాయకులు, ప్రైవేట్ వ్యక్తుల ప్రమేయం ఎంతవరకు ఉంది? అని ప్రశ్నిస్తున్నారు. నిందితులు ఇచ్చే సమాచారం ఆధారంగా.. మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా కీలక రాజకీయ నాయకులకు ఈ కేసుతో ఉన్న లింకులను ఛేదించేందుకు.. పక్కా ప్రణాళికతో సిట్ ముందడుగు వేస్తున్నట్లు సమాచారం. లిక్కర్ కేసులో సిట్ కస్టడీ విచారణ పూర్తి కాగానే.. సేకరించిన ఆధారాలను కోర్టుకు సమర్పించనున్నారు. ఈ స్కామ్ వల్ల రాష్ట్ర ఖజానాకు ఎంత నష్టం చేకూరింది? అనే దానిపై త్వరలోనే స్పష్టత రానుంది.

# ఏపీ రాజధానిగా అమరావతి చట్టబద్ధతకు రంగం సిద్ధం



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని చట్టబద్ధంగా ప్రకటించేందుకు రంగం సిద్ధమైంది. అమరావతిని రాజధానిగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి అధికారికంగా వినతిపత్రం సమర్పించింది. 2024 జూన్ 2తో ఉమ్మడి రాజధాని గడువు ముగియడంతో.. ఏపీకి రాజధానిని తప్పక ప్రకటించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో, రాజధానిగా అమరావతి ఎంపిక ప్రక్రియ, నిర్మాణ కార్యక్రమాలపై వివరాలను కూడా కేంద్రానికి నోట్ ద్వారా అందించారు. ఈ విషయమై.. కేంద్రం ఇప్పటికే అన్ని మంత్రిత్వ శాఖల నుంచి అభిప్రాయాలు సేకరించేసి, నీతి ఆయోగ్ అభిప్రాయాన్ని కూడా కోరినట్లు సమాచారం. ఈ ప్రక్రియ పూర్తయ్యాక పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టి అమరావతిని రాజధానిగా చట్టబద్ధంగా ప్రకటించేందుకు కేంద్రం సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఏపీ ప్రభుత్వం సూచించిన ప్రకారం.. 2024 జూన్? 2 నుంచి అమరావతిని రాష్ట్ర రాజధానిగా ప్రకటించేందుకు అన్ని చర్యలు కొనసాగుతున్నాయని తెలుస్తోంది.

# గ్రీన్ అమ్మోనియా కేంద్రాల్లో పెట్టుబడులు పెట్టండి



**అమరావతి, జనవరి 21:** దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో వివిధ దేశాలకు చెందిన వ్యాపార వేత్తలు, సీఈఓలతో భేటీ అవుతూ ఏపీ మంత్రి నారా లోకేశ్ బిజీ బిజీగా గడుపుతున్నారు. తాజా గా.. జపాన్‌కు చెందిన ప్రముఖ రెన్యువబుల్ ఎనర్జీ సంస్థ జెరా గ్లోబల్ సీఈవో అండ్ ఛైర్మన్ యుకియో కానితో మంత్రి లోకేశ్ దావోస్‌లో భేటీ అయ్యారు. ఏపీలోని గ్రీన్ అమ్మోనియా తయారీ కేంద్రాల్లో పెట్టుబడులు పెట్టాలని కోరారు లోకేశ్. జపాన్, ఇతర ఆసియా మార్కెట్లకు లో-కార్బన్ అమ్మోనియాను సరఫరా చేయడానికి మూలపేట, కృష్ణపట్నం, కాకినాడ పోర్టుల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉపయోగించుకుని సమీపంలోని గ్రీన్ అమ్మోని యా ఉత్పత్తి కేంద్రాల్లో పెట్టుబడులు పెట్టాలని వారికి విజ్ఞప్తి చేశారు లోకేశ్. పారిశ్రామిక వినియోగదారులకు దృఢమైన క్లీన్ ఎనర్జీ సరఫరా చేయడానికి రాయలసీమలో సౌర-పవన హైబ్రిడ్ ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని వెల్లడించారు. జపాన్ భవిష్యత్తు క్లీన్ ఇంధన దిగుమతులకు మద్దతు ఇవ్వడానికి భారత్‌లో గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా వాల్యూ చైన్లను ఏర్పాటు చేయాలని జెరా సంస్థ నిర్ణయించుకుంది. రెన్యూ ఎనర్జీ గ్లోబల్‌తో భాగస్వామ్యం ద్వారా యుటిలిటీ-స్కేల్ పునరుత్పాదక శక్తి తయారీలో భాగస్వామ్యం వహిస్తున్నట్లు జెరా సీఈవో యుకియో వెల్లడించారు. పునరుత్పాదక శక్తితో పాటు ఎలన్‌జీ ఆధారిత విద్యుత్ పరివర్తన, గ్రిడ్-బ్యాలెన్సింగ్ పరిష్కారాలపై దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు.

# డ్వాక్రా మహిళలకు కీలక బాధ్యతలు.



**అమరావతి, జనవరి 21:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు కీలక బాధ్యతలు అప్పగిస్తోంది. గ్రూపుల్లోని మహిళలకు ఆధునిక సాంకేతికతను అందించేందుకు చర్యలు చేపట్టింది. డ్వాక్రా గ్రూపుల్లో యాక్టివ్?గా ఉండే మహిళల్ని 'ఈ-నారీ'లుగా ఎంపిక చేసి, వారికి ప్రత్యేక బాధ్యతలు అప్పగించనుంది. ప్రస్తుతం సంఘాల వివరాలను సీసీలు, ఏపీఎంలు మ్యాపింగ్ చేస్తున్నారు. ఎంపిక పూర్తయ్యాక, సీఆర్పీలతో కలిసి వారికి శిక్షణ ఇస్తారు. ఈ కొత్త కార్యక్రమం ద్వారా, డ్వాక్రా గ్రూపుల్లోని మహిళలు సాంకేతికతను సులభంగా నేర్చుకుంటారు. 'ఈ-నారీ'లుగా ఎంపికైన వారికి ప్రత్యేక శిక్షణ ఉంటుంది. ఈ శిక్షణతో వారు తమ సంఘాల కార్యకలాపాలను మరింత మెరుగ్గా నిర్వహించగల రు. ప్రస్తుతం, సీసీలు, ఏపీఎంలు డ్వాక్రా సంఘాల వివరాలను సేకరిస్తున్నారు. ఈ సమాచారం ఆధారంగా, ఎవరు 'ఈ-నారీ'లుగా ఎంపిక కావాలో నిర్ణయిస్తారు. ఎంపిక ప్రక్రియ పూర్తయిన తర్వాత, వారికి శిక్షణ కార్యక్రమాలు ప్రారంభిస్తారు. ఈ శిక్షణలో, సీఆర్పీలు (కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్) కూడా పాల్గొంటారు. వారు మహిళలకు వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తారు. ఈ విధంగా, డ్వాక్రా మహిళలు ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకుని, తమ జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకుంటారు. గ్రామాల్లో 'ఈ-నారీ'లను ఎంపిక చేస్తున్నారు. ప్రతి పది సంఘాలకు ఒక ఈ-నారీని నియమిస్తారు. 25 సంఘాలున్న గ్రామాల్లో ముగ్గురి వరకు, అంతకంటే ఎక్కువ ఉంటే మరో ఇద్దరిని సీఆర్పీలుగా ఎంపిక చేసే అవకాశం ఉంది. ఈ-నారీలు 18 నుంచి 40 ఏళ్ల మధ్య వయసు కలిగి, 10వ తరగతి నుంచి డిగ్రీ వరకు విద్యార్హత కలిగి ఉండాలి. ఎక్కువ చదువుకున్న వారికి ప్రాధాన్యత ఇస్తారు.

# వైఎస్ జగన్ సంచలన నిర్ణయం పాదయాత్ర అప్పుడే.



**అమరావతి, జనవరి 21:** వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. మరోసారి పాదయాత్ర చేపట్టాలని నిర్ణయించారు. ఏలూరు నియోజకవర్గం వైసీపీ నేతలతో సమావేశం సందర్భంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రపై కీలక ప్రకటన చేశారు. ఏడాదిన్నర తర్వాత పాదయాత్ర మొదలుపెడతానని వైఎస్ జగన్ ప్రకటించారు. ఏడాదిన్నర కాలం ప్రజల్లోనే ఉంటానన్నారు. ఇక నుంచి ప్రతి శనివారం రోజున ఒక్కో నియోజకవర్గం నేతలతో భేటీ అవుతానని వైఎస్ జగన్ వెల్లడించారు. ఏలూరు నియోజకవర్గం నుంచే ఈ కార్యక్రమం మొదలుపెడుతున్నామన్నారు. వచ్చే నెల లేదా మార్చిలో ఏపీ ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెడుతోందన్న వైఎస్ జగన్ .. కూటమి ప్రభుత్వానికి మిగిలింది మరో రెండు బడ్జెట్లు మాత్రమేనన్నారు. కూటమి పాలనలో రెడ్ బుక్ రాజ్యాంగంతో ఏమైనా చేయవచ్చనే అహంకారంతో ఉన్నారన్న వైఎస్ జగన్.. రాష్ట్రంలో ఎక్కడా పోలీస్ వ్యవస్థ కనిపించడం లేదని ఆరోపించారు. ఆరోగ్య శ్రీని కనుమరుగు చేశారని..ఏలూరు నియోజకవర్గం నుంచే ఈ కార్యక్రమం మొదలుపెడుతున్నామన్నారు. వచ్చే నెల లేదా మార్చిలో ఏపీ ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెడుతోందన్న వైఎస్ జగన్ .. కూటమి ప్రభుత్వానికి మిగిలింది మరో రెండు బడ్జెట్లు మాత్రమేనన్నారు. 108,104 వ్యవస్థలను నిర్వీర్యం చేశారన్నారు. కూటమి పాలనలో వ్యవసాయ రంగం నాశనమైందని ఆరోపించారు. ప్రభుత్వంపై ప్రజలలో వ్యతిరేకత పెరిగిందన్న వైఎస్ జగన్.. చంద్రబాబు మోసాలను ప్రజలు గుర్తించారని అన్నారు. మరోవైపు 2017లోనూ వైఎస్ జగన్ పాదయాత్ర చేపట్టారు. 2017లో ప్రజా సంకల్పయాత్రను ప్రారంభించిన జగన్.. 13 జిల్లాల మీదుగా 3648 కిలోమీటర్ల మేరకు పాదయాత్ర సాగించారు. ప్రజలతో మమేకమవుతూ, వారి కష్టాలను వింటూ సుదీర్ఘ పాదయాత్ర సాగించారు వైఎస్ జగన్. అనంతరం 2019లో జరిగిన ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధించింది. ఏకంగా151 సీట్లలో విజయం సాధించి అధికార పగ్గాలు చేపట్టింది. అయితే 2024 ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైన వైసీపీని మళ్లీ నిలబెట్టాలంటే.. పాదయాత్రే మార్గమని వైఎస్ జగన్ ఆలోచిస్తున్నారు. ఈ క్రమంలోనే ఏడాదిన్నర తర్వాత పాదయాత్ర ప్రారంభించి ఎన్నికల సమయానికి పూర్తి చేసేలా ప్రణాళికలు రచిస్తున్నారు.

TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# కేంద్రం కీలక నిర్ణయం- బంగ్లాదేశ్‌లోని భారత అధికారుల కుటుంబ సభ్యులు స్వదేశానికి

**న్యూ ఢిల్లీ :**విధుల్లో భాగంగా బంగ్లాదేశ్‌లో ఉంటున్న దౌత్యవేత్తలు సహా ఇతర అధికారుల కుటుంబ సభ్యులను భారత్?కు తీసుకు రావాలని కేంద్రం నిర్ణయించింది. ఉద్రిక్త పరిస్థితులు, భద్రతా పరమైన ఆందోళనల నేపథ్యంలో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. బంగ్లాదేశ్‌లో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలకు కొన్ని వారాల ముందు ఈ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది.ఢాకాలోని హై కమిషన్‌తో పాటు ఇతర ప్రాంతాలలో ఉన్న అధికారులు తమ కుటుంబ సభ్యులను భారత్?కు తిరిగి పంపించాలని విదేశాంగ శాఖ సూచించినట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. అయితే వారిని భారత్?కు ఎప్పుడు తీసుకొస్తారో స్పష్టత లేదు. బంగ్లాదేశ్‌లోని అన్ని భార దౌత్య కార్యాలయాలు మూసివేయడం లేదని అధికారిక వర్గాలు తెలిపాయి. అవి పూర్తి స్థాయిలో కార్యకలాపాలు కొనసాగిస్తాయని చెప్పారు.భారత్‌కు ఢాకాలో హై కమిషన్? కార్యాలయంతో పాటు నాలుగు ప్రాంతాల్లో అసిస్టెంట్ హై కమిషన్ కార్యాలయాలు ఉన్నాయి. చటోగ్రామ్, ఖుల్నా, రాజ్‌షా హీస సిల్హెట్?లో దౌత్య కార్యాలయాలు ఉన్నాయి. బంగ్లాదేశ్?ను భారత దౌత్యవేత్తల, అధికారుల కుటుంబం లేనిదిగా ప్రకటించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. అంటే భవిష్యత్తులో అక్కడ విధులు నిర్వహించే భారత దౌత్యవేత్తలు, అధికారులు తమ కుటుంబాలను వెంట తీసుకెళ్లలేరు. ఈ విధానాన్ని ఇప్పటికే దాయాది దేశం పాకిస్థాన్‌లో కొనసాగుతోంది.గతేడాదిలో 645 మైనారిటీ దాడులుఅయితే బంగ్లాదేశ్?లో మైనారిటీలకు సంబంధించి గతేడాది 645 దాడులు జరిగినట్లు తాత్కాలిక సారథి మహమ్మద్? యూనస్?



కార్యాలయం వెల్లడించింది. వాటిలో 71 ఘటనల్లో మతపరమైన కోణాలు ఉన్నట్లు తెలిపింది. ఆలయాలపై దాడులకు సంబంధించి 38 ఘటనలు నమోదైనట్లు పేర్కొంది. 71లో 50 ఘటనలపై పోలీసులు కేసులు నమోదు చేశారని, అంతే సంఖ్యలో నిందితులను అరెస్టు చేశారని చెప్పింది. మరో 21 ఘటనల్లో తగు చర్యలు తీసుకున్నారని తెలిపింది. అన్ని నేరాలను తీవ్రంగా పరిగణిస్తున్నట్లు బంగ్లాదేశ్? తెలిపింది.అయితే ఈ గణంకాలను బంగ్లాదేశ్ హిందూ బుద్ధిస్ట్ క్రిస్టియన్ యూనిటీ కౌన్సిల్ (బీహెచ్‌బీసీయూసీ) ఖండించింది. 2025 డిసెంబర్?లో 10 హత్యలతో సహా 51 హింస ఘటనలు నమోదైనట్లు తెలిపంది. 10 హత్యల్లో ఏడుగురు హిందువులు మృతి చెందినట్లు పేర్కొంది. 2025 జనవరి నుంచి మార్చి మధ్యలో మైనారిటీలపై 142 దాడులు జరగ్గా, జూన్ నుంచి డిసెంబర్ మధ్య కాలంలో కేవలం "దైవదూషణ" ఆరోపణలతోనే సుమారు 71 దాడి ఘటనలు నమోదయ్యాయి.మైనారిటీలపై వరుస దాడులు2024 ఆగస్టులో షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోయింది. ఆ తర్వాత మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అయితే హసీనా ప్రభుత్వం కూలిపోవడానికి కీలక పాత్ర పోషించిన రాజకీయ కార్యకర్త ఉస్మాన్? హాదీ ఇటీవల హత్యకు గురైయ్యాడు. ఎన్నికల ప్రచారంలో ఉండగా అతడిపై గుర్తుతెలియని వ్యక్తులు కాల్పులు జరిపారు. ఆ తర్వాత సింగపూర్? ఆస్పత్రిలో చికిత్స పొందతూ మరణించారు. దీంతో బంగ్లాదేశ్?లో అల్లర్లు ప్రారంభయ్యాయి. భారత్?కు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టారు. ఆ సమయంలో బంగ్లాదేశ్?లో ఉంటున్న హిందువులపై దాడి చేశారు. ఇప్పుడు వరకు దాదాపు 10 మంది హిందువులు దాడులుకు బలయ్యారు.దీనిపై జనవరి 9న భారత్ ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. మతపరమైన హింసను అరికట్టడానికి బంగ్లాదేశ్ ప్రభుత్వం నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాలని భారత్? డిమాండ్ చేసింది. ఆ తర్వాత కూడా మరో వ్యక్తిపై దాడి జరిగింది. బంగ్లాదేశ్?లో రాజకీయ అస్థిరత ఏర్పడినప్పటి నుంచి మైనారిటీలపై దాడులు పెరిగాయి. ముఖ్యంగా హిందువుల ఇళ్లు, వ్యాపార సంస్థలు, దేవాలయాలే లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయి. దుండగులు చిన్నపాటి సాకులతో లేదా దొంగతనం ముసుగులో హత్యలకు పాల్పడుతున్నారు.

# ఎన్డీఏలో చేరిన ఏఎంఎంకే అధినేత టీటీవీ దినకరన్




**తమిళనాడు:** అసెంబ్లీ ఎన్నికల వేళ తమిళనాడు రాజకీయాల్లో పొత్తుల పర్వం మొదలైంది. ఏఎంఎంకే అధినేత టీటీవీ దినకరన్ ఎన్‌డీఏ కూటమిలో చేరారు. ఈ మేరకు చెన్నైలో తమిళనాడు బీజేపీ ఎన్నికల ఇన్?ఛార్జ్ పీయూష్ గోయల్?ను కలిసి తన నిర్ణయాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా టీటీవీ దినకరన్ మాట్లాడారు. రాజీ పడిన వారు ఎప్పుడు ఓడిపోరని అన్నారు. ఇదొక కొత్త ప్రారంభమని తెలిపిన ఆయన దివంగత మాజీ సీఎం జయలలిత మద్దతుదారులుగా తమిళనాడులో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేస్తామని చెప్పారు. వ్యక్తిగత వైరుధ్యాలు పక్కనపెట్టి తమిళనాడు అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ఎన్‌డీఏలో చేరానని తెలిపారు.దినకరన్? మళ్లీ ఎన్‌డీఏ కూటమిలో చేరడం సంతోషకరమని కేంద్రమంత్రి పీయూష్ గోయల్ అన్నారు. డీఎంకే అసమర్థ పాలన, ఆ పార్టీ నాయకులు చేసిన అవినీతిని తమిళనాడు ప్రజలకు తెలియజేస్తామని చెప్పారు. 2024 లోక్?సభ ఎన్నికల్లో దినకరన్ పార్టీ ఎన్?డీఏ కూటమిలో భాగంగా పోటీ చేసింది. అయితే గతేడాది కూటమి నాయకత్వ బాధ్యతలను పళనిస్వామికి అప్పగించగా ఆయన వ్యతిరేకించారు. విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీతో పొత్తు పెట్టుకోవాలని ప్రయత్నించినా అది సఫలం కాలేదు. చివరకు మళ్లీ ఎన్డీయే కూటమిలో చేరారు.

# తలరాత రాసి ఉంటే మా అన్న సీఎం అవుతారు



**బెంగళూరు:** అధికారం శాశ్వతం కాదు, అంతకుమించి ఓపిక కూడా శాశ్వతమని చెప్పలేమని తలరాత రాసి ఉంటే మా అన్న డీకే శివకుమార్ సీఎం అవుతాడని మాజీ ఎంపీ డీకే సురేశ్ అన్నారు. సదాశివనగర్‌లోని నివాసం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. సరైన సమయంలో తగిన నిర్ణయం తీసుకుంటామని అగ్రనేత రాహుల్‌గాంధీ సూచించారన్నారు. ఎమ్మెల్యేలను దృష్టిలో ఉంచుకుని వేచిచూస్తున్నామన్నారు. రాజకీయాలే కాదు ఏ రంగంలోనైనా ఉన్నతస్థానం అంత సులువుగా దక్కదు.ముఖ్యమంత్రి పదవి మా అన్నకు అంత సులువుగా లభించనుందని చెప్పలేం. ఎన్నో ఏళ్లుగా రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదిగారన్నారు. మా లక్ష్యం 2028 ఎన్నికలు అన్నారు. పార్టీ, ఎమ్మెల్యేలు, కార్యకర్తలను దృష్టిలో ఉంచుకుని ఓపికగా ఉన్నామన్నారు. పార్టీ అధ్యక్షుడిగా కొనసాగుతున్నందున క్రమశిక్షణ కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రప్రభుత్వం ఉపాధి పథకంలో మార్పుల ద్వారా రైతు కూలీలకు అన్యాయం జరుగుతోందన్నారు. కేంద్రమంత్రి కుమారస్వామి రాష్ట్ర రాజకీయాలకు తిరిగి వస్తే స్వాగతమన్నారు.మేము జాతీయ రాజకీయాల్లోకి వెళ్లమని సూచించినవారం కాదని, అలా అని రాష్ట్ర రాజకీయాలకు రావాలని కోరమన్నారు. వారి పార్టీకి ఆయనే అధిపతి అని, ఎలాంటి నిర్ణయమైనా తీసుకుంటారన్నారు. రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలకు ఇంకా రెండున్నరేళ్ల గడువు ఉందన్నారు. శాసనసభ సమావేశాలు ముగిశాక అధిష్ఠానం ఢిల్లీకి పిలిచే అవకాశం ఉందన్నారు. అవకాశం ఎప్పుడు, ఎలా వస్తుందో చెప్పలేమంటూ సమావేశాన్ని ముగించారు.

# ప్రపంచ ఆర్థిక శక్తులతో భారత్‌కు బలమైన సంబంధాలు

**దావోస్ :**వేదికగా జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్?లో సదస్సులో కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ దావోస్: వైష్ణవ్ కీలక కామెంట్స్ చేశారు. ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక శక్తులతో భారత్ అన్ని రంగాల్లోనూ బలమైన సంబధాలను కొనసాగిస్తోందన్నారు. దావోస్ సదస్సు అనేది దేశాల మధ్య అధికారిక వాణిజ్య ఒప్పందాల కోసం కాదని, ఆలోచనలను పంచుకోవడానికి, ద్వైపాక్షిక చర్చలు జరపడానికి ఉద్దేశించిన వేదిక అన్నారు. ఆధునిక సాంకేతికతను దేశ పౌరులందరికీ ఎలా అందిస్తుందో వివరించడానికి భారత బృందం అన్ని ప్రధాన సమావేశాలలో పాల్గొంటోందని తెలిపారు.దావోస్‌లో అమెరికా ప్రతినిధి బృందంతో భారత బృందం సమావేశం అవుతుందా? అని అడిగిన ప్రశ్నకు అశ్వినీ వైష్ణవ్ సమాధానమిచ్చారు. "దావోస్ ఫార్మాట్ సాధారణంగా ప్యానెల్ చర్చలు, ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించడానికి ఉద్దేశించినది. వాణిజ్య సమావేశాలు దేశాల సొంత షెడ్యూల్స్ ప్రకారం జరుగుతాయి. ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థలతో భారత్ మంచి సంబంధాలను కలిగి ఉంది" అని అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు.భారత ప్రతినిధి బృందం దావోస్ సదస్సు, అక్కడ జరిగే అన్ని ప్రధాన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటోందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి



దేవేంద్ర ఫడణవీస్ కూడా తనతో దావోస్ సదస్సుకు వచ్చారని వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో భారత్ అభివృద్ధి, ఆర్థిక వృద్ధిపై చర్చలు దావోస్ సదస్సులో ప్రధాన వేదికగా మారుతున్నాయని అభిప్రాయపడ్డారు. దేశ ఉనికి దావోస్?లో బలంగా వినిపిస్తోందన్నారు. సాంకేతిక రంగంలో భారత్ పోషిస్తున్న నాయకత్వ పాత్ర, సమ్మిళిత వృద్ధి అన్ని వేదికలలో ప్రధాన చర్చనీయాంశంగా ఉంటోందని స్పష్టం చేశారు.ఐదు రోజులపాటు సదస్సువరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ 56వ వార్షిక సమావేశం జనవరి 19న ప్రారంభమైంది. జనవరి 23తో ముగియనుంది. ఐదు రోజులపాటు జరగనున్న ఈ సదస్సుకు దావోస్ వేదికైంది. ఈ సమావేశానికి 130కి పైగా దేశాల నుంచి దాదాపు 3,000 మంది ప్రతినిధులు హాజరవుతున్నారు. వీరిలో పారిశ్రామికవేత్తలు, ప్రపంచ నాయకులు, పలు కంపెనీలకు చెందిన సీఈఓలు, ఆవిష్కర్తలు, సామాజికవేత్తలు, విద్యావేత్తలు, మేధావులు, నిపుణులు ఉన్నారు.సదస్సుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, కెనడా ప్రధాని మార్క్? కార్నీ, జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడ్రిక్ మెర్క్, ఐరోపా కమిషన్? అధ్యక్షురాలు ఉర్సులా వాండర్ లెయెన్, చైనా ఉప ప్రధాని హీ లీఫెంగ్, స్విట్జర్లాండ్ అధ్యక్షులు గయ్ పర్మెలిన్, పాకిస్థాన్? ప్రధాని షెహబాజ్ షరీఫ్, పాలస్తీనా ప్రధాని మహమ్మద్? ముస్తాఫా, ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఇసాక్ హెర్జోగ్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తదితరులు హాజరవుతున్నారు. దావోస సదస్సు భారత్? నుంచి భారీగానే ప్రతినిధులు పాల్గొంటున్నారు. కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, శివరాజ్ సింగ్ చౌహాన్, ప్రహ్లాద్? జోషి, కె.రామ్మోహన్ నాయుడు, సీఎంలు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్, హిమంత బిశ్వ , మోహన్ యాదవ్, హేమంత్ సోరెన్ హాజరయ్యారు.

# ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో ప్రపంచ దేశాల సహకారం అవసరం

**న్యూ ఢిల్లీ :**భారత్, స్పెయిన్ రెండూ ఉగ్రవాద బాధిత దేశాలనేనని కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ తెలిపారు. టెర్రరిజాన్ని ఎట్టి పరిస్థితు ల్లోనూ ప్రపంచం సహించకూడదని అన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ప్రపంచ దేశాల సహకారం అవసరమని అభిప్రాయపడ్డారు. దిల్లీలో స్పెయిన్ విదేశాంగ మంత్రి జోస్ మాన్యుయెల్ అల్బారెస్‌తో జైశంకర్ భేటీ అయ్యారు. ఈ క్రమంలో ఇరుదేశాలు ఎదుర్కొంటున్న ఉమ్మడి సవాళ్ల గురిం చి కీలక వ్యాఖ్యలు చేశారు."ప్రపంచంలో పరిణామాలు క్రమంగా మారుతున్నాయి. ఉమ్మడి సవాళ్లపై దేశాలు పరస్పరం సహకరిం చడం గతంలో కంటే ఇప్పుడు చాలా అవసరం. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ఈ సహకారం మరింత అవసరం. భారత్, స్పెయిన్ రెండూ ఉగ్రవాద బాధిత దేశాలు. ఉగ్రవాదాన్ని ప్రపంచ దేశాలు సహించకూడదు. టెర్రరిజం పట్ల జీరో టాల రెన్స్ ప్రదర్శించాలి." అని కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ అభిప్రాయపడ్డారు.అలాగే స్పెయిన్‌లోని కార్డోబాలో జనవరి 18న జరిగిన రైలు ప్రమాదంపైనా జైశంకర్ స్పందించారు. ఆ రైలు యాక్సిడెంట్‌లో మరణించిన 40 మంది మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. క్షతగాత్రులు త్వరగా కోలువాలని



ఆకాక్షించారు. కాగా, పట్టాలు తప్పిన హైస్పీడ్? రైలును మరో హైస్పీడ్ రైలు ఢీకొనడంతో స్పెయిల్‌లో దుర్ఘటన జరిగింది. ఈ యాక్సిడెంట్‌లో 40 మంది చనిపోగా, మరో 150 మందికిపైగా గాయపడ్డారు., స్పెయిన్ స్నేహపూర్వక సంబంధాలను కలిగి ఉన్నాయి. ఇరుదేశాలు మధ్య దౌత్య సంబంధాలు ఈ ఏడాది 70వ వార్షికోత్సవాన్ని జరుపుకుం టున్నాయి. వచ్చే నెలలో భారత్ ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌ను నిర్వహిస్తో ంది. ఏఐ పట్ల మా విధానం అందరినీ కలుపుకొని వెళ్లడమే. వడోదరలోని ఎయిర్‌బస్-టాటా జ-295 ఫైనల్ అసెంబ్లీ లైన్‌ను 2024 అక్టోబరులో సంయుక్తంగా ప్రారంబి ,ంచాం. ఈ ఏడాది సెప్టెంబర్ నాటికి ఫ్యాక్టరీ నుంచి మొదటి మేడ్ ఇన్ ఇండియా జ-295 విమానం బయటకు వస్తుందని మేము ఆశిస్తున్నాం.– – జైశంకర్, కేంద్ర విదేశాంగ మంత్రి యోగా, ఆయుర్వేదం, దేశ సంస్కృతి స్పెయిల్?లో ప్రాచుర్యం పొందాయి : జైశంకర్అలాగే ఇరుదేశాల మధ్య ఉన్న సాంస్కృతిక సంబంధాలను జైశంకర్ హైలెట్ చేశారు. యోగా, ఆయుర్వేదం, భారతీయ సంస్కృతి పొందాయని అన్నారు. స్పానిష్ భాష, సంస్కృతిపై భారత్?లో ఆసక్తి పెరుగుతోందని పేర్కొన్నారు. "యూరోపిన్ యూనియన్?లో భాగమైన స్పెయిన్ భారతదేశ అగ్ర వాణిజ్య భాగస్వాములలో ఒకటి. ఇరుదేశాల ద్వైపాక్షిక వాణిజ్యం 8 బిలియన్ డాలర్లు దాటింది. ఆర్థిక భాగస్వామ్యం ఇరు దేశాల బంధాలకు ఒక కీలకమైన స్తంభంలాంటిది. స్పానిష్ కంపెనీలు భారత్?లో ముఖ్యంగా మౌలిక సదుపాయాలు, పునరుత్పాదక ఇంధనం, ఇంజినీరింగ్, స్మార్ట్ సిటీలలో పెట్టుబడులు పెడుతున్నాయి. భారతీయ కంపెనీలు స్పెయిన్?లో ఐటీ, ఫార్మాస్యూటికల్స్, ఆటోమోటివ్ భాగాలలో ఇన్వెస్ట్ చేస్తున్నాయి. ఈ వ్యాపార సహకారాన్ని మరింతగా పెంచుకోవడానికి భారత్ కృషి చేస్తోంది. " అని జైశంకర్ వెల్లడించారు.

# ఉద్ధవ్‌కు షాక్ షిండే వర్గానికి మద్దతు ప్రకటించిన ఎంఎన్‌ఎస్



**కల్యాణ్:** మహారాష్ట్ర మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఠాక్రే సోదరులు కలిసి పనిచేసినప్పటికీ.. తాజాగా ఉద్ధవ్ ఠాక్రేకు గట్టి దెబ్బ తగిలింది. రాజ్ ఠాక్రే సారథ్యంలోని మహారాష్ట్ర నవనిర్మాణ ) కల్యాణ్-డోంబివిలి కార్పొరేషన్?లో ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని శివసేనకు మద్దతు ప్రకటించింది. కేడీఎంసీ ఎన్నికల్లో శివసేన(యూబీటీ), రాజ్? ఠాక్రే ఎంఎనస్ కలిసి పోటీ చేశాయి. అయితే.. ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం షిండే వర్గానికి ఎంఎన?స్ మద్దతు ప్రకటించడంతో ఉద్ధవ్ వర్గానికి షాక్ తగలింది.ఎంఎనస్ వర్గాల సమాచారం ప్రకారం.. వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా పొత్తుపై నిర్ణయం తీసుకోవాల్సిందిగా స్థానిక నేతలను రాజ్ ఠాక్రే సూచించారు. దీంతో కల్యాణ్-డోంబివిలి ప్రాంత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని షిండే శివసేనకు మద్దతివ్వాలని స్థానిక నాయకత్వం నిర్ణయం తీసుకుంది.కల్యాణ్-డోంబివిలి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మొత్తం 122 స్థానాలకు షిండే శివసేన 53 సీట్లు గెలుచుకుంది. బీజేపీ 50 సీట్లు దక్కించుకుంది. శివసేన(యూబీటీ) 11, ఎంఎనస్ 5, కాంగ్రెస్ 2, ఎన్‌సీపీ(ఎస్‌పీ) ఒక స్థానం గెలుచుకున్నాయి. ఎంఎన?స్ మద్దతుతో షిండే శివసేనకు 58 మంది కార్పొరేటర్ల మద్దతు లభించింది. దీంతో అధికార మహాయుతి కూటమి కేడీఎంసీపై పట్టు సాధించినట్లైంది.

# ఉపాధి హామీ పథకం అంతానికి కుట్ర

**న్యూ ఢిల్లీ :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా అంతం చేయడానికి కుట్ర పన్నుతోందని లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. తన సొంత నియోజకవర్గమైన ఉత్తర్‌ప్రదేశ్ లోని రాయ్‌బరేలీలో మంగళవారం పర్యటించిన ఆయన, కార్య కర్తల సమావేశంలో మోదీ సర్కార్ తీరును ఎండగట్టారు. ఈ సందర్భంగా ఆయనకు ఒక అపూర్వమైన బహుమతి లభించింది. తన తాతయ్య ఫిరోజ్ గాంధీకి చెందిన దశాబ్దాల నాటి డ్రైవింగ్ లైసెన్స్ ఆయన చేతికి చిక్కడంతో రాహుల్ భావోద్వేగానికి లోన య్యారు.మహాత్ముడిని అవమానించారుకేంద్రం కొత్తగా తీసుకొ చ్చిన చట్టంపై రాహుల్ మండిపడ్డారు. "యూపీఏ హయాంలో మేం తెచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని మోదీ ప్రభుత్వం మార్చేసి ంది. 20 ఏళ్ల నాటి చట్టాన్ని రద్దు చేసి, డిసెంబర్ 18, 2025న కొత్త చట్టాన్ని (వీబీ-జీ రామ్ జీ బిల్లు) పార్లమెంటులో ఆమోదిం పజేసుకుంది. ఇందులో నుంచి 'మహాత్మా గాంధీ' పేరును తొలగించారు. ఇది జాతిపితను ఘోరంగా అవమానించడమే. కేవలం పేరు మార్చడమే కాదు, పేదలకు ఉన్న రక్షణ కవచాన్ని కూడా తొలగించారు. ఇది ప్రజాస్వామ్య మూలాలపై జరిగిన దాడి" అని రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు.అదానీ, అంబానీల కోసమేనామోదీ విధానాలు కార్పొరేట్లకు కొమ్ముకాసేలా ఉన్నాయని రాహుల్ ఆరోపించారు. "ప్రధాని మోదీకి ఉపాధి హామీ పథకం అంటే గిట్టదు. ఆయన గతంలోనే పార్లమెంటులో ఈ పథకం ఎందుకూ



పనికిరాదని ఎగతాళి చేశారు. ఇప్పుడు దాన్ని పూర్తిగా ఎత్తేయాలని చూస్తున్నారు. పేద కార్మికులకు దక్కాల్సిన డబ్బును, అదానీ, అంబానీ వంటి బడా పారిశ్రామికవేత్తలకు మళ్లించడమే ఆయన లక్ష్యం. దేశ సంపద కొద్దిమంది చేతుల్లోనే ఉండాలని మోదీ కోరుకుంటున్నారు. మేం పేదలను కాపాడుతుంటే, మోదీ వారి పొట్ట కొడుతున్నారు" అని విమర్శించారు.రాష్ట్రాల మెడపై కత్తికొత్త చట్టంలోని నిబంధనలను రాహుల్ తప్పుబట్టారు. "కొత్త చట్టం ప్రకారం ఉపాధి హామీ నిధుల్లో 40 శాతం వాటాను రాష్ట్రాలే భరించాలి. ఇది సాధ్యమయ్యే పనేనా? బీజేపీ పాలిత రాష్ట్రాలు కచ్చితంగా తమ వాటా ఇవ్వవు. తద్వారా నిధుల లేమితో పథకం దానంతట అదే మూతపడుతుంది. ఇదే మోదీ అసలు ప్లాన్" అని రాహుల్ విశ్లేషించారు.ఢిల్లీ పెత్తనం వద్దుఉపాధి హామీ పథకం అమలుపై రాహుల్ స్పష్టమైన వైఖరిని వెల్లడిం చారు. "ఈ పథకాన్ని దిల్లీ నుంచో, లఖ్?నవూ నుంచో నడిపించకూడదు. అధికారుల పెత్తనం అస్సలు ఉండకూ డదు. ఇది పంచాయతీ స్థాయిలోనే అమలు కావాలి. గ్రామ ప్రధాన్‌లకే ఆర్థిక అధికారాలు ఉండాలి. అప్పుడే జవాబుదారీతనం ఉంటుంది" అని సూచించారు. దేశవ్యా ప్తంగా ఉపాధి హామీని రక్షిం చుకోవడానికి కాంగ్రెస్ 'ఎమ్‌జీఎంఆరజీఏ బచావో సంగ్రామ్' పేరుతో ఉద్యమం చేస్తోందని, ఫిబ్రవరి 25 వరకు ఇది కొనసాగుతుందని తెలిపారుతాతయ్య లైసెన్స్ చూసిరాజకీయ విమర్శల మధ్య రాహుల్ పర్యటనలో ఒక ఉద్వేగభరిత సన్నివేశం చోటుచేసుకుంది. రాయ్‌బరేలీ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించడానికి రాహుల్ వెళ్లారు. అక్కడ వికాస్ సింగ్ అనే నిర్వాహక కమిటీ సభ్యుడు రాహుల్‌కు ఒక పాత డ్రైవింగ్ లైసెన్స్‌ను అందజేశారు. అది మరెవరోది కాదు, రాహుల్ తాతయ్య, రాయ్‌బరేలీ మాజీ ఎంపీ ఫిరోజ్ గాంధీది. దశాబ్దాల క్రితం నాటి ఆ లైసెన్స్‌ను చూసి రాహుల్ ఆశ్చర్యపోయారు. దాన్ని చాలా ఆసక్తిగా, జాగ్రత్తగా పరిశీలించారు. వెంటనే తన ఫోన్‌లో ఆ లైసెన్స్‌ను ఫొటో తీసి, తన తల్లి సోనియా గాంధీకి వాట్సాప్‌లో పంపించారు.

# కూలిన మిలటరీ శిక్షణ విమానం కొనసాగుతున్న సహాయక చర్యలు




**లక్నో, జనవరి 21:** ఉత్తరప్రదేశ్ ప్రయాగ్ రాజ్‌లో మిలటరీ శిక్షణ విమానం కూలింది. ప్రయాగ్ రాజ్ నగర శివారులోని చెరువులో ఈ శిక్షణ విమానం కూలింది. ఈ ఘటనలో ఇద్దరు పైలట్లు సురక్షితంగా ప్రాణాలతో బయటపడ్డారు. ఈ ఘటనపై సమాచారం అందగానే.. ఆర్మీ ఉన్నతాధికారులు ఘటన స్థలానికి చేరుకున్నారు. సిబ్బంది సహాయక చర్యలు చేపట్టింది. చెరువులోని ఎయిర్ క్రాఫ్ట్? నుంచి పైలట్లను బయటకు తీశారు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి. ఈ ఘటనపై దర్యాప్తునకు ఆర్మీ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు

గురువారం,
జనవరి 22, 2026
TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక






**ఆ నిర్మాత నేను హీరో అంటే సినిమా చేయనని వెళ్లిపోయాడు.**

జబర్దస్త్ కమెడియన్ ధనరాజ్ తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే. బుల్లితెరపై, వెండితెరపై నటుడిగా, హాస్యనటుడిగా తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. సినీరంగంలో నిలబడడానికి ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్న ధనరాజ్, నిర్మాతగా ఎంట్రీ ఇవ్వడానికి గల కారణాలను ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. తాను హీరోగా చేయాలనే కోరికతో ఉన్న సమయంలో దర్శకుడు అచ్యుత్ తనకు అనుకూలంగా ఒక కథను సిద్ధం చేశారని తెలిపారు. ఈ కథ కోసం పెద్ద హీరోలు అడిగినా అచ్యుత్ ధనరాజ్?తోనే చేయాలని పట్టుబట్టారని, అయితే నిర్మాత దీనికి అంగీకరించలేదని చెప్పారు. అచ్యుత్ పట్టుదల నచ్చి, ఆయన కోసం నిర్మాతగా మారాలని నిర్ణయించుకున్నానని.. ముందుగా 50 లక్షల బడ్జెట్?లో "ధనలక్ష్మి తలుపు తడితే" అనే పేరుతో సినిమా ప్రారంభమైందని తెలిపారు. మొదటిసారి నిర్మిస్తున్న సినిమా గ్రాండ్?గా ఉండాలనే ఉద్దేశంతో స్నేహితులైన ప్రతాప్, ప్రసాద్?లను భాగస్వాములను చేసుకుని బడ్జెట్ పెరిగిందని ధనరాజ్ పేర్కొన్నారు.బుల్లితెర నుండి సినిమాల్లోకి వచ్చిన నటులు రాంప్రసాద్, గెటప్ శ్రీను, సుడిగాలి సుధీర్, ఆది వంటి వారు విజయవంతంగా రాణిస్తున్నారని ధనరాజ్ అన్నారు. ఒక సినిమా విజయవంతమైతే, అందులో ఒక్క సీన్ చేసిన నటుడికి కూడా మంచి పేరు వస్తుందని, సినిమా పరాజయం పాలైతే ఎన్ని సీన్లు చేసినా ప్రయోజనం ఉండదని ఆయన స్పష్టం చేశారు. తనకు హీరోగా ఏదైతే ఆశ ఉందో, ఆ ఆశ అప్పటికే "ఏకే రావు పీకే రావు" వంటి రెండు మూడు చిన్న సినిమాలు చేయడంతో బలంగా మారిందని ఆయన చెప్పారు. దర్శకుడు అచ్యుత్ తనకు ఒక కథను సిద్ధం చేశారని, ఆ కథ కోసం చాలా సినిమాలు వదిలేసి, మరెవరితోనూ చేయనని పట్టుబట్టారని ధనరాజ్ గుర్తుచేసుకున్నారు. పెద్ద పెద్ద హీరోలు కూడా అడిగినా, అచ్యుత్ ధనరాజ్?తోనే ఆ సినిమా చేయాలని దృఢంగా నిలబడ్డారు. అయితే, ఒక నిర్మాత ధనరాజ్?తో సినిమా చేయనని ఓపెనింగ్ చేసేసి కూడా అంగీకరించలేదని తెలిపారు. అయినప్పటికీ, అచ్యుత్ వెనక్కి తగ్గకుండా తిరుగుతూనే ఉండడం, ఆయనలోని పట్టుదల, ప్యాషన్ తనకు నచ్చాయని అన్నారు.తన వల్ల అచ్యుత్ ఇంతగా రిజెక్ట్ చేయబడి, ఇంత కృషి చేస్తున్నందుకు తాను కూడా ఏదైనా చేయాలనుకున్నానని ధనరాజ్ చెప్పారు. ఆ సినిమా పెద్ద బడ్జెట్ అవుతుందని, తమ దగ్గర అంత డబ్బు లేదని భావించి, అచ్యుత్?తో చిన్న సినిమా చేద్దామని నిర్ణయించుకున్నారు. అప్పుడు అచ్యుత్ "ధనలక్ష్మి తలుపు తడితే" అనే 50 లక్షల బడ్జెట్ సినిమా కథను చెప్పారని తెలిపారు. అయితే, మొదటిసారి నిర్మాతగా చేస్తున్న సినిమా కొంచెం గ్రాండ్?గా ఉండాలనే ఉద్దేశంతో, ధనరాజ్ తన స్నేహితులైన ప్రతాప్, ప్రసాద్?లను భాగస్వాములను చేసుకున్నారు. ఈ క్రమంలో బడ్జెట్ పెరిగిందని, అలా ఆ సినిమా చేయడానికి శ్రీకారం చుట్టానని వివరించారు. సినిమా సక్సెస్ అయితే, అందులో ఒక్క సీన్ చేసిన వ్యక్తికి కూడా మంచి పేరు వస్తుందని, సినిమా ఆడకపోతే ఎన్ని సీన్లు చేసినా ప్రయోజనం ఉండదని ధనరాజ్ స్పష్టం చేశారు. సక్సెస్ అనేది తమ చేతుల్లో లేదని, ఫ్లాప్?ల ప్రభావం నటుడిపై పడుతుందని అన్నారు.

# తగ్గేదేలేదు స్టార్ హీరోల మధ్య టఫ్ ఫైట్ రికార్డ్స్ సెట్ చేస్తున్నట్లేనా







యంగ్ హీరోల మధ్యే కాదు సీనియర్ హీరోల మధ్య కూడా టఫ్? ఫైట్ నడుస్తోంది. కథల ఎంపిక, కలెక్షన్? రికార్డుల విషయంలో సీనియర్ స్టార్స్ మధ్య గట్టి పోటి కనిపిస్తోంది. మార్కెట్ లెక్కలు మారిపోవటంతో టాలీవుడ్ సీనియర్స్, కొత్త హైట్స్ రీచ్ అయ్యేందుకు అన్ని రకాలుగా కష్టపడుతున్నారు.టాలీవుడ్ సీనియర్ స్టార్ హీరోస్ సత్తా చాటుతున్నారు. కుర్రహీరోలకు పోటీనిస్తూ.. నటనపరంగా, గ్లామర్ పరంగా తక్కువేమి కాదంటూ, తమ సత్తా చాటుతున్నారు. ఏకంగ వంద కోట్లో చేరిపోయి, రికార్డ్స్ బ్రేక్ చేస్తున్నారు.టాలీవుడ్ సీనియర్ స్టార్ హీరోస్ సత్తా చాటుతున్నారు. కుర్రహీరోలకు పోటీనిస్తూ.. నటనపరంగా, గ్లామర్ పరంగా తక్కువేమి కాదంటూ, తమ సత్తా చాటుతున్నారు. ఏకంగ వంద కోట్లో చేరిపోయి, రికార్డ్స్ బ్రేక్ చేస్తున్నారు.సంక్రాంతి బరిలో మన శంకరవరప్రసాద్‌గారు సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న చిరు, ఆ సినిమాతో మరో రేర్? రికార్డ్ సెట్ చేశారు. రిలీజ్ అయిన ఫస్ట్ వీక్‌లోనే 200 కోట్ల క్లబ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన మన శంకరవరప్రసాద్?గారు చిరు కెరీర్?లో వంద కోట్ల మార్క్‌ను క్రాస్ చేసిన నాలుగో సినిమాగా నిలిచింది.సంక్రాంతి బరిలో మన శంకరవరప్రసాద్‌గారు సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న చిరు, ఆ సినిమాతో మరో రేర్? రికార్డ్ సెట్ చేశారు. రిలీజ్ అయిన ఫస్ట్ వీక్‌లోనే 200 కోట్ల క్లబ్?లోకి ఎంట్రీ ఇచ్చిన మన శంకరవరప్రసాద్?గారు చిరు కెరీర్‌లో వంద కోట్ల మార్క్?ను క్రాస్ చేసిన నాలుగో సినిమాగా నిలిచింది.మరో సీనియర్ స్టార్ బాలకృష్ణ కూడా ఇదే రేంజ్?లో జోరు చూపిస్తున్నారు. వరుస విజయాలతో సూపర్ ఫామ్‌లో బాలయ్య, అఖండ 2తో నిరాశపరిచినా... ఆ సినిమాను కూడా వంద కోట్ల మార్క్ దాటించటంలో సక్సెస్ అయ్యారు. దీంతో ఈ క్లబ్‌లో ఐదు సినిమాలతో టాప్? ప్లేస్?లో ఉన్నారు బాలకృష్ణ.మరో సీనియర్ స్టార్ బాలకృష్ణ కూడా ఇదే రేంజ్?లో జోరు చూపిస్తున్నారు. వరుస విజయాలతో సూపర్ ఫామ్‌లో బాలయ్య, అఖండ 2తో నిరాశపరిచినా... ఆ సినిమాను కూడా వంద కోట్ల మార్క్ దాటించటంలో సక్సెస్ అయ్యారు. దీంతో ఈ క్లబ్‌లో ఐదు సినిమాలతో టాప్? ప్లేస్?లో ఉన్నారు బాలకృష్ణ.విక్టరీ స్టార్ వెంకటేష్ కూడా వంద కోట్ల క్లబ్‌లో ప్లేస్ సంపాదించారు. ఎఫ్? 2, సంక్రాంతి వస్తున్నాం సినిమాలతో హండ్రెడ్ క్రోర్ మార్క్‌ను క్రాస్ చేసిన వెంకీ, మన శంకర వరప్రసాద్?గారు మూవీలో చేసిన గెస్ట్ రోల్‌తో హ్యాట్రిక్ కొట్టారు.విక్టరీ స్టార్ వెంకటేష్ కూడా వంద కోట్ల క్లబ్‌లో ప్లేస్ సంపాదించారు. ఎఫ్ 2, సంక్రాంతి వస్తున్నాం సినిమాలతో హండ్రెడ్ క్రోర్ మార్క్‌ను క్రాస్ చేసిన వెంకీ, మన శంకర వరప్రసాద్‌గారు మూవీలో చేసిన గెస్ట్ రోల్‌తో హ్యాట్రిక్ కొట్టారు .ఈ విషయంలో కింగ్ నాగార్జున మాత్రం కాస్త వెనకబడ్డారు. కుబేర, బ్రహ్మాస్త్ర లాంటి సినిమాలతో టాప్ గ్రాసర్స్ లిస్ట్‌లో ప్లేస్ దక్కించుకున్నా... సోలోగా వంద కోట్ల క్లబ్‌లోకి ఎంట్రీ ఇవ్వలేకపోయారు. అందుకే అప్ కమింగ్ సినిమాలతో ఆ కల నెరవేర్చుకోవాలనుకుంటున్నారు నాగ్.ఈ విషయంలో కింగ్ నాగార్జున మాత్రం కాస్త వెనకబడ్డారు. కుబేర, బ్రహ్మాస్త్ర లాంటి సినిమాలతో టాప్? గ్రాసర్స్ లిస్ట్‌లో ప్లేస్ దక్కించుకున్నా... సోలోగా వంద కోట్ల క్లబ్‌లోకి ఎంట్రీ ఇవ్వలేకపోయారు. అందుకే అప్? కమింగ్ సినిమాలతో ఆ కల నెరవేర్చుకోవాలనుకుంటున్నారు నాగ్?.


# ప్రేమలో పడ్డారా పెళ్లి వార్తలపై క్లారిటీ ఇచ్చిన మృణాల్!



కన్నడ బ్యూటీ రుక్మిణీ వసంత ప్రేమలో పడ్డారన్న వార్తలు సౌత్ సర్కిల్స్‌లో వైరల్ అవుతున్నాయి. బెంగళూరుకు చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్? సిద్ధాంత్?తో ఆమె డేటింగ్ చేస్తున్నారన్న వార్తలు వైరల్ అవుతున్నాయి. వీరిద్దరు కలిసున్న ఫోటోలు కూడా సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి.కన్నడ బ్యూటీ రుక్మిణీ వసంత ప్రేమలో పడ్డారన్న వార్తలు సౌత్? సర్కిల్స్?లో వైరల్ అవుతున్నాయి. బెంగళూరుకు చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్? సిద్ధాంత్?తో ఆమె డేటింగ్ చేస్తున్నారన్న వార్తలు వైరల్ అవుతున్నాయి. వీరిద్దరు కలిసున్న ఫోటోలు కూడా సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి.కన్నడ బ్యూటీ రుక్మిణీ వసంత ప్రేమలో పడ్డారన్న వార్తలు సౌత్? సర్కిల్స్?లో వైరల్ అవుతున్నాయి. బెంగళూరుకు చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ సిద్ధాంత్‌తో ఆమె డేటింగ్ చేస్తున్నారన్న వార్తలు వైరల్? అవుతున్నాయి. వీరిద్దరు కలిసున్న ఫోటోలు కూడా సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి.మృణాల్ క్లారిటీ..పెళ్లి వార్తలపై మృణాల్ టీమ్ క్లారిటీ ఇచ్చింది. ప్రస్తుతం మృణాల్ దృష్టాంతా కెరీర్? మీదే ఉందని, ఆమె వరుస సినిమాలతో బిజీగా ఉన్నారని వెల్లడించింది. హిందీలో మూడు సినిమాలు చేస్తున్న మృణాల్?, తెలుగు డెకాయిట్ మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఫిబ్రవరి, మార్చిలో వరుసగా మృణాల్ నటించిన సినిమాలు ప్రేక్షకుల ముందుకు రానున్నాయి.మృణాల్ క్లారిటీ..పెళ్లి వార్తలపై మృణాల్ టీమ్ క్లారిటీ ఇచ్చింది. ప్రస్తుతం మృణాల్ దృష్టాంతా కెరీర్? మీదే ఉందని, ఆమె వరుస సినిమాలతో బిజీగా ఉన్నారని వెల్లడించింది. హిందీలో మూడు సినిమాలు చేస్తున్న మృణాల్, తెలుగు డెకాయిట్ మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఫిబ్రవరి, మార్చిలో వరుసగా మృణాల్ నటించిన సినిమాలు ప్రేక్షకుల ముందుకు రానున్నాయి.ఇంట్రస్టింగ్ విషయం :యుఫోరియా మూవీ ట్రైలర్ రిలీజ్ చేసిన దర్శకుడు గుణశేఖర్? ఇంట్రస్టింగ్ విషయాన్ని రివీల్ చేశారు. లీడ్ క్యారెక్టర్?లో నటించేందుకు సారా అర్జున్? అంగీకరిస్తేనే ఈ సినిమా చేద్దామని, లేదంటే ప్రాజెక్ట్ పక్కన పెట్టేదమని ముందే డిసైడ్ అయ్యామన్నారు. ఈ సినిమాతో 20 మంది కొత్త నటీనటులు పరిచయం అవుతున్నారు.ఇంట్రస్టింగ్ విషయం :యుఫోరియా మూవీ ట్రైలర్ రిలీజ్ చేసిన దర్శకుడు గుణశేఖర్? ఇంట్రస్టింగ్ విషయాన్ని రివీల్ చేశారు. లీడ్ క్యారెక్టర్‌లో నటించేందుకు సారా అర్జున్? అంగీకరిస్తేనే ఈ సినిమా చేద్దామని, లేదంటే ప్రాజెక్ట్ పక్కన పెట్టేదమని ముందే డిసైడ్ అయ్యామన్నారు. ఈ సినిమాతో 20 మంది కొత్త నటీనటులు పరిచయం అవుతున్నారు.వసూళ్ల పరంగా దూసుకుపోతున్న అనగనగా ఒక రాజు :సంక్రాంతి కానుకగా రిలీజ్ అయిన అనగనగా ఒకరాజు వసూళ్లు పరంగా దూసుకుపోతోంది. రిలీజ్ అయిన మూడు రోజుల్లోనే 60 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. ఈ సినిమా వంద కోట్ల మార్క్?ను క్రాస్ చేయటం పక్కా అంటున్నారు విశ్లేషకులు. నవీన్? పొలిశెట్టి, మీనాక్షి చౌదిరి జంటగా తెరకెక్కిన ఈ సినిమాకు మారి దర్శకత్వం వహించారు.వసూళ్ల పరంగా దూసుకుపోతున్న అనగనగా ఒక రాజు :సంక్రాంతి కానుకగా రిలీజ్ అయిన అనగనగా ఒకరాజు వసూళ్లు పరంగా దూసుకుపోతోంది. రిలీజ్ అయిన మూడు రోజుల్లోనే 60 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. ఈ సినిమా వంద కోట్ల మార్క్‌ను క్రాస్ చేయటం పక్కా అంటున్నారు విశ్లేషకులు. నవీన్? పొలిశెట్టి, మీనాక్షి చౌదిరి జంటగా తెరకెక్కిన ఈ సినిమాకు మారి దర్శకత్వం వహించారు.ప్రదీప్ రంగనాథన్ : కోలీవుడ్ యంగ్ హీరో ప్రదీప్ రంగనాథన్ మరోసారి మెగా ఫోన్ పట్టబోతున్నారు. శ్రీలీల, మీనాక్షి చౌదరి లీడ్ రోల్స్?లో ఓ సోషియో ఫాంటసీ మూవీ ప్లాన్ చేస్తున్నారు. ప్రజెంట్ డిస్కషన్ స్టేజ్‌లో ఉన్న ఈ సినిమాను ఏజీఎస్? ఎంటర్?టైన్మెంట్ సంస్థ నిర్మిస్తోంది. ప్రదీప్ హీరోగా నటించిన లవ్ ఇన్స్యూరెన్స్ కంపెనీ త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది.ప్రదీప్ రంగనాథన్ : కోలీవుడ్ యంగ్ హీరో ప్రదీప్ రంగనాథన్ మరోసారి మెగా ఫోన్? పట్టబోతున్నారు. శ్రీలీల, మీనాక్షి చౌదరి లీడ్ రోల్స్‌లో ఓ సోషియో ఫాంటసీ మూవీ ప్లాన్ చేస్తున్నారు. ప్రజెంట్ డిస్కషన్ స్టేజ్‌లో ఉన్న ఈ ఏజీఎస్ ఎంటర్?టైన్మెంట్ సంస్థ నిర్మిస్తోంది. ప్రదీప్? హీరోగా నటించిన లవ్ ఇన్స్యూరెన్స్ కంపెనీ త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది.

# అప్పుడు చైల్డ్ ఆర్టిస్ట్ ఇప్పుడు క్రేజీ హీరోయిన్

చైల్డ్ ఆర్టిస్టులు ఇప్పుడు హీరోహీరోయిన్లుగా అలరిస్తున్న సంగతి తెలిసిందే. అప్పట్లో బాలనటీనటులుగా గుర్తింపు తెచ్చుకున్నవారిలో కొందరు చదువులపై దృష్టి పెట్టారు. మరికొందరు ఇండస్ట్రీలో సక్సెస్ అవుతున్నారు. తాజాగా అనికా సురేంద్రన్ షేర్ చేసిన ఫోటోస్ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. చీరకట్టులో అందమైన ఫోటోషూట్స్ షేర్ చేసింది. బాలనటిగా చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టిన అనికా సురేంద్రన్, ప్రస్తుతం దక్షిణ భారత చిత్ర పరిశ్రమలో ప్రధాన కథానాయికగా తనదైన ముద్ర వేసింది. ఇప్పుడిప్పుడే హీరోయిన్ గా అలరిస్తుంది. అలాగే తెలుగు, తమిళంలో సరైన అవకాశం కోసం ఎదురుచూస్తుంది ఈ అమ్మడు. బాలనటిగా చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టిన అనికా సురేంద్రన్, ప్రస్తుతం దక్షిణ భారత చిత్ర పరిశ్రమలో ప్రధాన కథానాయికగా తనదైన ముద్ర వేసింది. ఇప్పుడిప్పుడే హీరోయిన్ గా అలరిస్తుంది. అలాగే తెలుగు, తమిళంలో సరైన అవకాశం కోసం ఎదురుచూస్తుంది ఈ అమ్మడు తమిళంలో అత్యధిక చిత్రాల్లో నటించింది. విశ్వాసం, ఎన్నై అరిందాల్ వంటి చిత్రాలతో ఎక్కువగా పాపులర్ అయ్యింది. ఈ రెండు సినిమాల్లో ఆమె అజిత్ కూతురిగా కనిపించింది. చిన్నవయసులోనే బాలనటిగా విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది ఈ ముద్దుగుమ్మ. తమిళంలో అత్యధిక చిత్రాల్లో నటించింది. విశ్వాసం, ఎన్నై అరిందాల్ వంటి చిత్రాలతో ఎక్కువగా పాపులర్ అయ్యింది. ఈ రెండు సినిమాల్లో ఆమె అజిత్ కూతురిగా కనిపించింది. చిన్నవయసులోనే బాలనటిగా విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది ఈ ముద్దుగుమ్మ.ఆ తర్వాత కొన్నాళ్లపాటు సినిమాలకు దూరంగా ఉన్న ఈ అమ్మడు.. బుట్టబొమ్మ మూవీతో కథానాయికగా పరిచయమైంది. ఈ మూవీ ఆశించిన స్థాయిలో హిట్టు కాకపోయినా నటిగా ప్రశంసలు అందుకుంది అనికా. ఆ తర్వాత ఓ మై డార్లింగ్ చిత్రంతో నటిగా అరంగేట్రం చేసింది. ఆ తర్వాత కొన్నాళ్లపాటు సినిమాలకు దూరంగా ఉన్న ఈ అమ్మడు.. బుట్టబొమ్మ మూవీతో కథానాయికగా పరిచయమైంది. ఈ మూవీ ఆశించిన స్థాయిలో హిట్టు కాకపోయినా నటిగా ప్రశంసలు అందుకుంది అనికా. ఆ తర్వాత ఓ మై డార్లింగ్ చిత్రంతో నటిగా అరంగేట్రం చేసింది. ధనుష్ తెరకెక్కించిన నిలవుక్కు ఎన్ మేల్ ఎనాడి కోపం (తెలుగులో జాబిలమ్మ నీకు అంత కోపమా) సినిమాతో కథానాయికగా హిట్టు అందుకుంది. ఆ తర్వాత ఇందిరా చిత్రంలో కనిపించింది. అందం, అభినయంతో మెప్పించినప్పటికీ ఈ బ్యూటీకి ఆశించిన స్థాయిలో అవకాశాలు రావడం లేదు.



# వరుస హిట్లతో దూసుకుపోతున్న అనిల్ రావిపూడి డ్రీమ్ ప్రాజెక్ట్ ఏంటో తెలుసా?



ఇటీవల 'మన శంకరవరప్రసాద్' సినిమాతో సంక్రాంతి బరిలో నిలిచి మరో భారీ విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నస్టార్ డైరెక్టర్ అనిల్? రావిపూడి తాజాగా తన సినీ ప్రస్థానం గురించి ఆసక్తికరమైన విషయాలు వెల్లడించారు. తన కెరీర్ మొదట్లో ఎదురైన సవాళ్లు, అగ్ర హీరోలతో చేయాలనుకుంటున్న సినిమాలు, ముఖ్యంగా భవిష్యత్తులో తాను తీయబోయే డ్రీమ్ ప్రాజెక్టులపై అనిల్? చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మరి అందరినీ నవ్వించే ఈ దర్శకుడి మనసులో ఉన్న ఆ భారీ పౌరాణిక చిత్రం ఏంటి? ఎన్టీఆర్‌తో సినిమా ఎందుకు ఆగిపోయింది?అనిల్ రావిపూడి ప్రస్థానంలో 'పటాస్' సినిమా ఒక మలుపు. ఆ సినిమానే తన అడ్రస్ అని ఆయన నా మీద నమ్మకంతో పటాస్ సినిమా తీయడానికి ముందుకు వచ్చారు. ఆయన ఆ రోజు ఆ నిర్ణయం తీసుకోకపోతే, ఈరోజు సుప్రీం, రాజా ది గ్రేట్, ఫ్2, సంక్రాంతికి వస్తున్నాం, మన శంకరవరప్రసాద్ లాంటి సినిమాలు ఉండేవి కావు" అని అల్ పేర్కొన్నారు. కళ్యాణ్ రామ్ చేసిన ఆ మేలుకు తాను జీవితాంతం రుణపడి ఉంటానని స్పష్టం చేశారు.యంగ్ టైగర్ ఎన్టీఆర్‌తో సినిమా చేయాలనేది ప్రతి దర్శకుడి కోరిక. అనిల్ రావిపూడి కూడా ఒక సందర్భంలో ఎన్టీఆర్‌ను కలిసి ఒక అద్భుతమైన పాయింట్ చెప్పారట. "రాజా ది గ్రేట్ షూటింగ్ సమయంలో తారక్?ను కలిసి ఒక లైన్ చెప్పాను. అది ఆయనకు బాగా నచ్చి, పూర్తి కథ వింటానని గంటన్నర సమయం కేటాయించమన్నారు. కానీ అప్పుడు నాకు సమయం కుదరకపోవడంతో ఆ గొప్ప అవకాశం చేజారింది" అని అనిల్ ఆవేదన వ్యక్తం చేశారు. అదే సమయంలో ఎన్టీఆర్ 'జై లవకుశ'కు ఓకే చెప్పడం జరిగిపోయింది. అయితే భవిష్యత్తులో మంచి కథతో వెళ్తే ఎన్టీఆర్?తో పనిచేసే అవకాశం కచ్చితంగా వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.బఫెట్ లాంటి కెరీర్.అందరి స్టార్ హీరోలతో సినిమాలు చేయాలనేది తన లక్ష్యమని అనిల్ రావిపూడి తెలిపారు. మహేష్ బాబు, ఎన్టీఆర్, రామ్ చరణ్, అల్లు అర్జున్ లాంటి అగ్ర హీరోలతో పనిచేయాలని ఉందని చెప్పారు. దీనిపై ఆయన ఒక ఆసక్తికరమైన పోలిక చెప్పారు. "బఫెట్?లో అన్ని రకాల వంటకాలు రుచి చూసినట్లు, నా కడుపు నిండే వరకు టాలీవుడ్ లోని అందరి హీరోలతో సినిమాలు చేయాలనుంది" అని సరదాగా చెప్పుకొచ్చారు. ఇప్పటికే మహేష్ బాబుతో 'సరిలేరు నీకెవ్వరు' వంటి బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న అనిల్, మిగిలిన హీరోల కోసం కథలు సిద్ధం చేస్తున్నారు

Editor Boddupally Mallaiah 3-62, Yendabetla, Nagarkurnool, Telangan - 509209, Publisher, Owner And Printer, Gundur Shyam ,
Shyam Agencies Telkapally(M), Telangana 509385. Published 2-48/1 Near Hanuman Temple, Telkapally(M) Dist.Nagarkurnool, Telangana 509385.
Ph 9441946907, Email : nijamenijayithi@gmail.com Website : nijamenijayithi.com